మనం
చిత్తూరు-నెల్లూరు-కడప
శుక్రవారం |5| జనవరి| 2018 | పేజీలు : 16

మనగెలుపు కుప్పం నుంచి
మొదలు కావాలి

- జగన్ వెంట తరలి వస్తున్న కార్యకర్తలు
- ప్రజాసంకల్ప యాత్రలో మాట్లాడుతున్న వైఎస్ జ గన్ మోహన్ రెడ్డి



సదుం, జనవరి 4, మనం న్యూస్ః మన గెలుపు కుప్పం నియోజకవర్గం నుండే మొదలుకావాలి'' శ్రీ వైయస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర.. కుప్పం నుంచి భారీగా తరలి వచ్చిన అభిమానులు.. శ్రీ వైయస్ జగన్ కు సంఘీ భావం తెలిపిన కుప్పం ప్రజలు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన శ్రీ వైయస్ జగన్ బి.సి.లను సులువుగా మోస గించవచ్చని కుప్పం నియోజకవర్గం ను చంద్రబాబు ఎంచుకున్నారు. బి.సి. లకు ఏం చేసారని చంద్రబాబు ను నిలదీయండి. కుప్పం లో చంద్రబాబు ను ఓడిస్తేనే బి.సి.లకు మేలు జరుగుతుంది. వై.యస్.ఆర్ కాంగ్రెస్ ప్రకటించిన నవరత్నాలు వలన పేదలు, బి.సి.లు బాగుపడతారు మన గెలుపు కుప్పం నియోజకవర్గం నుండే మొదలుకావాలి. చంద్రమౌళి ని గెలిపిస్తే కేబినెట్ లో కూర్చోబెట్టి కుప్పం ను చంద్రబాబు కాంటే మెరుగ్గా అభివ ద్ధి చెస్తా బస్ యాత్రలో కుప్పం వచ్చి ప్రతి మండలం పర్యటిస్తా వై.స జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర భాగంగా గురువారం సదుం మండలం నుంచి ప్రారంభం ఐనది ఈ సందరేంగా పుంగనూరు %వీ.ా.% రామచంద్రారెడ్డి గారితో పార్టీ నాయకులు ఆయనకు గణ స్వాగతం **మిగతా 2లో**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి లయన్ ఖాసింఖాన్

- కదిరి నియోజకవర్గాన్ని ఆశిస్తున్న ఖాసింఖాన్



కడప, జనవరి 4 మనం బ్యూరో న్యూస్ :కడప, అనంత పురం జిల్లాలో ప్రముఖ సంఘసేవకుడుగా గుర్తింపు పొంది కాంగ్రెస్ పార్టీలో వుంటూ వైఎస్రాజశేఖర్రెడ్డి అభిమాని అయిన లయన్ ఖాసింఖాన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలపై జిల్లాలో చర్చ మొదలైంది. రెండు రోజు ల క్రితం వాయల్పాడులో జరుగుతున్న ప్రజాసంకల్పయా త్ర సందర్భంగా ఖాసింఖాన్ తమ తనయుడు మన్సూర్ అలీఖాన్తో కలిసి వైఎస్ జగన్ మోహన్రెడ్డిని కలిశారు. ప్రజాసంకల్పయాత్రకు పూర్తిసంఘీభావం తెలిపారు. ప్రజ ల సంక్షేమ కార్యక్రమాలు తెలుసుకో **మిగతా 2లో**

ఎసిబి వలలో
రెవెన్యూ సర్వేయర్ శ్రీరాములు

- గతంలో ఎందరివద్దో లంచాలు తీసుకున్న సర్వేయర్
- ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు




రికార్డులను పరిశీలిస్తున్న ఎసిబి సిఐ రామచంద్ర బృందం

రైల్వేకోడూరు, జనవరి 4 (మనం న్యూస్) :స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తు న్న సర్వేయర్ చౌడ వరం శ్రీరాములు రూ.10 వేలు లంచం తీసుకొంటూ ఎ సిబి వలలో పడ్డారని ఎసిబి డిఎస్పి **మిగతా 2లో**

కొండలోనే కోట

- ఇదే ఉదయగిరి దుర్గం
- శ్రీకృష్ణ దేవరాయలు జయించిన కోట
- ఈ కోటలో శ్రీ అనంతపద్మనాభ స్వామి నేలమాళిగలకు మించిన సంపద నిక్షిప్తం
- ఇప్పటికే సంపద దుండగుల అన్యాక్రాంతం
- పట్టించుకోని పర్యాటక శాఖ



ఉదయగిరి, మనం న్యూస్, జనవరి 4ఃరాష్ట్రంలో పర్యాటక రంగం వెనుకపడి వుంది. పర్యాటక శాఖ ఎంతో విలువైన చారిత్రక కట్టడాలను పరిరక్షించడంలో విఫలమైందని చెప్పుకోవాలి. అందుకు నిదర్శనం విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు ఏలిన ఉదయగిరి దుర్గమే. విజయనగర సామ్రాజ్యంలో వున్న రాజ్యాలలో ఉదయగిరి దుర్గం ఒకటి. ఇది ఎంతో ప్రాచుర్యం సంతరించుకున్న నిర్మాణం. కాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విలువైన మిగిలివున్న చారిత్రాత్మక కట్టడాలను పరిరక్షించలేకపోతున్నారు. కొండే కోట. ఉదయగిరి కొండ అంతర్భాగంలో శ్రీకష్ణదేవరాయల కోట వుండేది. గణపతి దేవుడు ఏలుబడిలో వున్న ఈ అద్భుతమైన కోటను శ్రీకష్ణదేవరాయలు స్వయాన దండయాత్రలో పాల్గొని సుదీర్ఘకాలం కొనసాగించారు. సుమారు 18 నెలలు ఈ దండయాత్రను కొనసాగించిన తర్వాత చివరకు రాయలు వశం చేసుకున్నారు. దీనినిబట్టి చూస్తే .. ఈ కోట విజయనగర సామ్రాజ్యంలో ఎంత కీలకంగా వుందో చెప్పుకోవచ్చు. రాయలు ఈ కోటలో ధనాగారాన్ని, వజ్ర వైడూర్యాలను రహస్య భాండాగారం రూపంలో వుంచారని ప్రాచుర్యంలో వుంది. కోట అంతర్భాగంలో ఎన్నో రహస్య సొరంగాలు, ఎన్నో రహస్యాలు దాగివున్నాయి. ఇప్పటికీ పురావస్తు శాఖ ఈ రహస్యాలను ఛేదించలేకపోతున్నది. ఈ కోట గుండానే రహస్య సొరంగాల ద్వారా కనిగిరి దుర్గానికి మార్గం వుండేది. అలాగే కందుకూరుకు కూడా ఈ కోట గుండా సొరంగ మార్గం వున్నది. ఇవి కాకుండా ఇంకా ఎన్నో అద్భుతమైన రహస్యాలు ఈ కోట అంతర్భాగంలో నిక్షిప్తమై వున్నాయి. కేరళ రాష్ట్రంలో కొలువైయున్న శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయంలో బయటపడిన నేలమాళిగలను మించి ఈ కోటలో కోకొల్లలుగా నిధులు వున్నట్లు ప్రచారం సాగుతోంది. దేశంలోనే ఎంతో విలువైన ఈ కట్టడాన్ని ప్రభుత్వాలు విస్మరించాయి. ఈ కట్టడ పరిరక్షణను గాలికి వదిలాయి. దీంతె దుండగులు, దొంగలు కోట అంతర్భాగంలో ఇష్టానుసారంగా తవ్వకాలు చేపడుతున్నారు. ఇప్పటి కే ఎంతో విలువైన బంగారు ఆభరణాలను దుండగులు అపహరించుకుని వెళ్లారని స్థానికులు అంటున్నారు. భూమి **మిగతా 2లో**

కొండలోనే కోట

(మొదటి పేజీ తరువాయి)



నుంచి రెండు వేల అ డుగుల ఎత్తుగల ఈ కోట ఎంతో దుర్భేద్యం గా వుంటుంది. శత్రువు లు కూడా ఛేదించలేని విధంగా రూపొందించబడినది. అందుకనే రాయ లు ఈ కోటను సుదీర్ఘ కాలం దండయాత్ర చేసి కైవసం చేసుకున్నారు. ఈ కొండ భాగం పరిసర ప్రాంతాలలో స్మగ్లర్లు, దుండగులు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని ఇప్పటికీ కుళ్లగించే ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. విలువైన కోటను ఇకనైనా పరిరక్షించేందుకు భావి తరాలకు పర్యాటక శాఖ అధికారులు చూపించ గలిగితే ఇదొక అద్భుతమైన కట్టడంగా పర్యాటకులు తిలకించే అవకాశం వుంది. కొండ పైకి ఎక్కి కోటను చేరాలంటే సుమారు 10 గంటల సమయం పడుతుంది. ఈ మధ్యలో అనేక వన్యప్రాణులు సంచరిస్తూ వుంటాయి. అయినప్పటికీ స్మగ్లర్లు ఏ మాత్రం భీతిల్లకుండా విలువైన నిధుల కోసం ఎప్పటికప్పుడు చేజిక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. ఇంకనూ విలువైన నిధులు ఈ కోటలో అతి రహస్యంగా నిక్షిప్తమై వున్నాయని, వీటిని ఛేదించేందుకు పురావస్తు శాఖాధికారులకే వీలవుతుంది. ఎందుకంటే అప్పట్లో రహస్యంగా ఈ నిధి నిక్షేపాలను ఇక్కడ దాచిపెట్టడం జరిగిందని, శత్రురాజులు దండయాత్రలు చేసినప్పుడు ఈ నిధి నిక్షేపాలు వారి కంట పడకుండా వుండేవిధంగా భద్రపరచారని సమాచారం. ఈ నిధి నిక్షేపాలను ఓ అద్భుతమైన శక్తి పర్యవేక్షిస్తుందని కూడా కొందరు ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం కర్నూలు జిల్లాలో కోటలోని నిధులను వెలికి తీసే కార్యక్రమం చేపట్టింది. అదేవిధంగా ఉదయగిరి కోటలో కూడా నిధులను వెలికి తీయగలిగితే ఆ సంపద ప్రభుత్వానికి వశమవుతుంది. పురావస్తు శాఖ ఈ కీలకమైన కార్యక్రమాన్ని చేపట్టి, కోటను, కోటలోని నిధులను పరిరక్షించాలని ఉదయగిరివాసులు కోరుతున్నారు.

దళితులపై దాడులకు అంతంలేదా...? అనే అంశంపై రాష్ట సదస్సు



కడప రూరల్, జనవరి 4 మనం న్యూస్ : ప్రస్తుతం దేశంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలనే డిమాండ్‌తో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నామని, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు మునెయ్య, సీనియర్ నాయకులు ఓబులయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను స్మరించుకుంటున్న సమయంలో దళితులపై హిందుత్వ సంఘాలు దాడులు చేయడం దారుణమని, క్షమించరాని నేరమని మహారాష్ట్రలో భీంకోరేగాలో హింసాత్మక ఘటనలకు ఆర్‌ఎస్‌ఎస్, హిందుత్వ శక్తులు ప్రేరేపిస్తూ దళితులపై దేశ వ్యాప్తంగా దాడులు చేయడం అన్యాయమన్నారు. అలాగే రాష్ట్రంలో గరుగపర్రు సాంఘీక బహిష్కరణ, దేవరపల్లి భూ ఆక్రమణ, దొండపాడు రక్తపాతం వంటి ఘటనలతో చంద్రబాబు దళిత వ్యతిరేక విధానాలు నశించాలన్నారు. దేశంలో బిజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపై, అంబేద్కర్ వాదులపై దాడులు పెరిగిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వారు దళితులకు ప్రగతిశీల శక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పీఎస్ నగర నాయకులు వినోద్, కిరణ్, ప్రవీణ్, మనోహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి లయన్ ఖాసింఖాన్

(మొదటి పేజీ తరువాయి)

వడంలో దివంగత ముఖ్యమంత్రి పాదయాత్ర చేసి ప్రజల కష్టనష్టాలను తెలుసుకొని వాటిని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ప్రజలకు ప్రకటించడం జరిగింది. దీంతో ఆకర్షితులైన అప్పట్లో ఉమ్మడి రాష్ట్రంలో వున్న తెలుగు ప్రజలు వైఎస్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. కాగా ఖాసింఖాన్ కడప జిల్లాలో ఆడిటర్‌గా వుంటూ ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. అంతేకాకుండా సేవే పరమావధిగా భావిస్తూ ఎటువంటి స్వలాభాపేక్షను ఆశించకుండా సమాజంలోని పేద వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తూ వచ్చారు. ఆడిటర్ కావడంతో అనేక ప్రముఖ వ్యక్తులతో సంబంధాలు వుండడం, రాజకీయ నాయకులతో పరిచయాలు వుండడం వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో కూడా ఆయనకు సన్నిహిత సంబంధాలు వుండడంతో గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేశారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా బరిలోకి దిగారు. కాంగ్రెస్ పార్టీ ఖాసింఖాన్‌కు మద్దతు తెలపాలని ఆశించినా కొన్ని కారణాల వల్ల ఆయనకు కాంగ్రెస్ పార్టీ బహిరంగంగా మద్దతు ప్రకటించలేదు. అయినప్పటికీ ఆయన ఎన్నికల బరిలో నిలబడి ఒంటరి పోరాటం చేశారు. ఆ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ రాజకీయ పరిపక్వతను సాధించారు.ఓడినంత మాత్రాన నిరాశపడకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వచ్చారు. 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో హిందుపురం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేఅవకాశం లభించింది. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి స్వయానా ఖాసింఖాన్‌ను పిలిపించి హిందుపురం నుంచి పోటీ చేయాలని కోరారు. అప్పట్లో తీవ్రంగా వైఎస్ హవా వీస్తున్న నేపథ్యంలో ఖాసింఖాన్ హిందుపురం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. విజయం ఖాసింఖాన్‌దేనని అధిష్టానం కూడా అంచనా వేసింది. నిఘా వర్గాలు కూడా ఖాసింఖాన్ గెలుస్తారని నివేదికలు పంపారు. అయితే చివరి క్షణాన ఓ వర్గం ఖాసింఖాన్‌కు ఆశించిన స్థాయిలో సహకరించకపోవడంతో ఆయన ఓటమి పాలు కావాల్సి వచ్చింది. ఆ వర్గం మాటిచ్చిన ప్రకారం ఖాసింఖాన్‌కు పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చి వుంటే అందరూ ఊహించిన విధంగా ఆయన పార్లమెంట్ సభ్యుడుగా గెలిచేవారు. కేంద్ర మంత్రి వర్గంలో కూడా స్థానం లభించేదని అప్పట్లో ఊహాగానాలు కూడా వుండేవి. కానీ మనుషులు ఊహించిన విధంగా ఫలితాలు వుండవు. గెలుపోటములు, పదవులు దక్కడం అన్నీ కూడా దైవాదీనమేనని చెప్పవచ్చు. అయితే అందుకు మనుషుల కృషి కూడా ఎంతో చేయాల్సి వుంటుంది. ఇదే పరిణామం ఖాసింఖాన్ విషయంలో కూడా జరిగిందని చెప్పవచ్చు. ఒక దశలో ఆయన పూర్తిగా నష్టపోయారని పుకార్లు కడప నగరంలో వెలువెత్తాయి. రెండుసార్లు ఎన్నికల్లో నిలబడి ఏమాత్రం రాజకీయ అనుభవం లేకుండా ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో తరువాత రాజకీయ అనుభవం సాధించి వైఎస్ మాట కాదనకుండా అనంతపురం జిల్లా హిందుపురం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడారు. దీంతో రెండుసార్లు ఎన్నికల్లో నిలబడి ఓటమిచెందిన ఖాసింఖాన్ ఆర్థికంగా పూర్తిగా నష్టపోయారన్న గుసగుసలు వినిపించాయి. కానీ ఆయనపై వస్తున్న పుకార్లు, గుసగుసలను ఆయన ఏమాత్రం ఖాతరు చేయకుండా తిరిగి సమాజంలో నిలదొక్కుకొని ఎవరు పల్లెత్తు మాట అనకుండా వారినోటికి కళ్లెం వేశారు. ప్రస్తుతం ఆడిటర్‌గా కొనసాగుతున్న ఆయన విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారు. గుడ్‌బర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ స్థాపించారు. అదేవిధంగా వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, తెలుగు పండిట్ కళాశాలను, విద్యాసాధన జూనియర్, డిగ్రీ కళాశాలలకు తదితర విద్యాసంస్థలకు చైర్మన్‌గా వుంటూ వాటి పురోభివృద్ధికి, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆయన కృషి చేస్తూనే వున్నారు. ఇంతకాలం గత కొన్ని మాసాల క్రితం ఆయన అనారోగ్యం పాలయ్యారు. తిరిగి దేవునిదయవల్ల ప్రజాశీస్సులతో పూర్తి ఆరోగ్యవంతులుగా మారి ప్రజాసేవకు నిమగ్నమయ్యారు. రాజకీయాలపై తీవ్ర ఆకాంక్ష వున్న ఆయన



ఒక అడుగు ముందుకేసి వైకాపా అధినేత ప్రజాసంకల్పయాత్రలో జగన్ అడుగులో అడుగు వేసేందుకు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఆయన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిశారని వెంటనే సోషల్ మీడియాలో, ఫేస్‌బుక్‌లో జగన్‌ను కలిసిన దృశ్యాలు ఫోటోలతో సహా దర్శనమిచ్చాయి. దీంతో ఖాసింఖాన్ రాబోయే కాలంలో వైకాపాలో చేరడం ఖాయమనే చర్చ తీవ్రంగా జరుగుతోంది.

కదిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీకి సిద్ధం

లయన్ ఖాసింఖాన్‌ది సొంత నియోజకవర్గం కదిరి. ఆయన అక్కడే పుట్టి పెరిగారు. అత్యంత పేదరికంలో పుట్టిన ఆయన కష్టపడి చదువుకొని డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ నిమిత్తం కడపకు వచ్చి స్థిరపడ్డారు. కాలక్రమేణా ఆయన ఆడిట్ రంగంలో రాణించారు. జిల్లాలో ప్రముఖ ఆడిటర్‌గా ఖాసింఖాన్ పేరుగాంచారు. కాగా కదిరి నియోజకవర్గంలో కూడా ఆయనకు మంచి పేరుంది. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ఆయన చేసిన రాజకీయ పర్యటనలు, సభలు, సమావేశాలతో అక్కడి నాయకులతో సంబంధాలు ఏర్పడ్డాయి. అనంతరం హిందుపురం పార్లమెంట్ స్థానానికి పోటీ చేసినప్పుడు కూడా కదిరి నియోజకవర్గ ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పరచుకున్నారు. అంతేకాకుండా కదిరి నియోజకవర్గంలో అధిక శాతం మైనార్టీ ఓటర్లు వుండడం విశేషం. మైనార్టీ నాయకులందరు కూడా లయన్ ఖాసింఖాన్‌ను ఆదరిస్తూ వచ్చారు. అయితే కొంతకాలం రాజకీయాలకు దూరంగా వున్న ఆయన 2014 ఎన్నికల్లో పోటీ చేయాలని వున్నా, అవకాశాలు వైకాపా తరపునుంచి వచ్చినప్పటికీ కొంతకాలం రాజకీయాలకు దూరంగా వుండాలని నిర్ణయించుకున్నారు. కదిరి నియోజకవర్గం నుంచి మైనార్టీ వర్గానికి చెందిన అభ్యర్థి చాంద్‌బాష వైకాపా తరపున గెలుపొందారు. అయితే ఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఆకర్ష్ పథకంలో భాగంగా చాంద్‌బాష తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. ఈ నేపథ్యంలో కదిరి మైనార్టీల నియోజకవర్గంగా గుర్తింపు పడిన నేపథ్యంలో లయన్ ఖాసింఖాన్ కదిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఒక అడుగు ముందుకేశారన్న వాదనలు వినవస్తున్నాయి. ఇదే నిజమైతే వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి సైతం ఖాసింఖాన్ రాకను సాదరంగా ఆహ్వానించడంతో పాటు కదిరి నియోజకవర్గ అసెంబ్లీ సీటును కేటాయించడంలో ఏమాత్రం వెనకడుగు వేయరని రాజకీయ విశ్లేషకులు ప్రాథమికఅంచనాకు వచ్చారు. ఏది ఏమైనా రాజకీయాల్లో రాణించి ప్రజాప్రతినిధిగా సేవ చేయాలన్న తలంపు ఆయనలో బలంగా వున్న కారణంగానే ఆచితూచి కొన్ని సంవత్సరాల పాటు రాజకీయాలను అధ్యయనం చేసి నేడు రాజకీయాల్లోకి ప్రస్తానం చేసే విషయంలో భాగంగా ఆయన పేదలకు మంచి జరిగే కార్యక్రమాన్ని చేపడుతున్న ప్రజాసంకల్పయాత్రకు, జగన్‌మోహన్‌రెడ్డికి సంఘీభావం తెలుపుతూ భవిష్యత్‌లో వైకాపాలోకి వస్తున్నాననే సంకేతాలను ప్రజలకు ఇచ్చారని తెలుస్తోంది.

మనగెలుపు కుప్పం నుంచి మొదలు కావాలి


(మొదటి పేజీ తరువాయి)

పలికారు 79%% చింతమకుల పల్లి వై.కా.పా నాయకులు సుబ్రహ్మణ్యంరెడ్డి, సర్పంచ్ మల్లి కార్జునరెడ్డి వేదపండితుల మంత్రోచ్చారణల తో స్వాగతం పలికారు వీరితో పాటు పుంగ నూరు లీడ్ క్యాప్ మాజీ ఛైర్మన్ రెడ్డెప్ప జగన్ ను కలిసి శ్యాలువా కప్పి స్వామివారి ప్రసాదా లు అందజేశారు. పెద్దురు, పాలమంద, బలిజ పల్లిలలో పార్టీ జండాను జగన్ ఆవిష్కరించారు. బలిజ పల్లిలో గ్రామస్థులు దాదాపు 300కిలోల పూలపాన్పు పరిచి జగన్ కు స్వాగతం పలికారు.ప్రతి పల్లెలో మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఉదయం 10గంటలకు ప్రారంభమైన జగన్ పాదయాత్ర కంభంవారి పల్లి కురావ పల్లి వద్ద బస ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో రాజంపేట %వీ.ా% వెంకట మిదున్ రెడ్డి, పుంగనూరు %వీ.ా.% రామచంద్రా రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెడిరెడ్డి, సుధీర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి ఇతర నాయకులు %హ్% కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎసిబి వలలో రెవెన్యూ సర్వేయర్ శ్రీరాములు

(మొదటి పేజీ తరువాయి)



డిఎస్‌పి నాగరాజు



సర్వేయర్ శ్రీరాములు

నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ కోడూరు మండలంలోని చియ్యవరం పంచాయతీ మొలకలపోడుకు చెందిన యు.సుబ్బనరసమ్మకు చెందిన 3.5 ఎకరాల మామిడి తోటకు సంబందించి సరిహద్దులు చూపేందు కోసం 2017 మార్చిలో సర్వే కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్నారని, 2017 నవంబర్‌లో సర్వేయర్ సర్వే పూర్తి చేశాడని, ఆ సర్వే చేసిన రిపోర్టును ఇవ్వాల్సిందిగా సుబ్బనరసమ్మ కోరగా రూ.10 వేలు నగదు ఇస్తేనే రిపోర్టు ఇస్తానని ఆమెకు సర్వేయర్ శ్రీరాములు చెప్పడంతో సుబ్బనరసమ్మ సమీప బంధువైన రమేష్‌తో సంప్రదించి ఎసిబిని ఆశ్రయించారని గురువారం సాయంత్రం 6.30 గంటల సమయంలో రెవెన్యూ కార్యాలయం వద్ద రూ.10 వేలు లంచం తీసుకొన్న సర్వేయర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. నగదును స్వాధీనం చేసుకొని రికార్డులు పరిశీలిస్తున్నామని డిఎస్‌పి తెలిపారు. ఈ దాడుల్లో ఎసిబి సిఐలు రామచంద్ర, సుధాకర్‌రాజు, సిబ్బంది ప్గొన్నారు.

భూ పంపిణీ భూటకమే

గంగవరం, జనవరి 4,(మనం న్యూస్)ః గత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా భూపంపిణీ కార్యక్రమం చేపట్టింది.అయినా అప్పట్లోనే అర్హులైన పేదలకు భూములు మాత్రమే లేదు.భూకబ్జాదారుల ఆధీనంలో వున్న భూములను మాత్రమే రెవెన్యూ అధికారులు ఆగమేగాలతో సర్వేలు చేయకపోయినా అప్రోమెంట్‌గా సొంత దఅష్టితో రికార్డులు తయారు చేసి భూపంపిణీ కార్యక్రమంలో ప్రకటించి చేతులు దులుపుకున్నారని విమర్శలు వెల్లువెతాయి .కొత్తగా మిగులు భూములు ప్రభుత్వం భూములను అధికారులు గుర్తించలేకపోయారు.ఆ సందర్బంలో అనేక చోట్ల కొంత మంది భూకబ్జాదారులు, వేద దళితులు భూముల సెతం రెవెన్యూ అధికారులతో కుమ్మకై కాజేశారు.అసలు భూపంపిణీ అంటేనే అర్హులైన పేదలకు భూములు పంచడం ఆ పదానికి అధికారులు తూట్లుపొడచి లక్షలాది రూపాయిలు సొమ్ము చేసుకున్నారని వినికిడి, నాటి కాలంలో భూముల కోసం దేశ రాష్ట్ర ప్రజలంత పోరాటలు చేసి అనేక మంది ప్రాణాలు కోల్పోయిన సందర్భలున్నాయి. ఆ సమయంలో కూడా పాలక వర్గాలు చాపకింద నిరులాగా అసలైన వారికి దక్కనివ్వకుండా బీనామి పేర్లతో నమోదు చేసి ఆఖరికి ఆ భూములు భుస్వాముల చేతుల్లోకి వచ్చాయి.దాంతో రాష్ట్ర వ్యాప్తంగా భూ వ్యవస్థ ఏర్పాటు అయింది.నాటి ప్రభుత్వాలు దున్ని వాడిదే భూమి అంటూ చట్టాన్ని తీసుకు వచ్చిన భూసీలింగ్ తదితరల జీఓలు ప్రవేశపెట్టినా భూస్వాములను, భూకబ్జాదారులను నియంత్రించలేకపోయ్యారు.పాలకుల దుష్టలాచనలతో పేదల ప్రజలు అభివఅద్ధికి ఆకాశానికి భూమికి వున్నంత దూరం వెనక్కివెళ్లారు.పథకాల మాత్రం పేదలకే అంటూ ప్రచారం చేస్తూ మరో ప్రక్క వాటిని డేగళ్ళలగా పేదవాడు అందుకోలేని ఎత్తుకు తన్నుకుపోతున్నారు.ఇప్పటికే పేద, దళితులు, ఒక సెంటు సాగుభూమి లేకుండా రెక్కల కష్టంతో జీవనాన్ని దుర్బరంగా కొనసాగిస్తున్నారు.ప్రభుత్వ ప్రవేశ పెట్టిన భూపంపిణీలోనైన కొంత సాగు భూమి దక్కుతుందని కొండంత ఆశతో వున్న పేదవారికి అఖరికి, నిరాశ మిగిలింది.ఇప్పటికే సాగుభూమిని ఒక సెంటైన సాధించుకోవాలనే దఅక్పతంతో పట్టువీడని విక్రమార్కుడిలాగా కాళ్ళు అరిగేలా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పరిస్థితులు కోకొల్లాలుగా వున్నాయి.పలమనేరు నియోజక వర్గంలో అన్ని మండల రెవెన్యూ అధికారుల పరిధిలో ఉన్నప్పటికి వందలాది ఎకరాలు మిగులు, ప్రభుత్వం భూములు వున్నాయి.వాటిని కూడా ప్రస్తుత ప్రభుత్వాలు గుట్టుచప్పుడు కాకుండా గోప్యంగా పెట్టుబడి దారులు ఎప్పుడు అడిగితే అప్పుడు అందించడానికి ఆన్‌లైన్‌లో దాచిపెట్టారు. మరికొన్ని భూములు గతంలో ఎవరెతే భూపంపిణీలో భూములు పొందారో వారి చేతుల్లోనే వున్నాయి.వాటిని కదలించే నాథుడు లేదు.వాటి జోలికి వెళ్ళితే రాజకీయ పలుకబడి దబ్బుబలా, కులంబలాలు ప్రదర్శించి పేదలను భయబాత్రులకు గురి చేస్తున్నారు.అనేక చోట్ల అగ్రకుల పెత్తందారులు పేదలను కొట్టి గ్రామ బహిష్కరణలోపాటు ప్రాణాలు తిస్తున్నారు.దాంతో పేద దళితులు భూమి లేకపోయిన రెక్కల కష్టంతో బ్రతుకుదామనే సంకల్పంతో నిత్యం రెక్కడితే డొకాడని స్థితిలో జీవనం సాగిస్తున్నారు.అనేక గ్రామాలలో పేద దళితులు చనిపోతే శవం దహనం చేసుకోవడానికి స్మశాన స్థలం కూడా కరువెంది.ఇక భూపంపిణి భూటకమేనంటూ ఆశలు వదలి రెక్కల కష్టమే మనకు ఆధారం అంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే జన్మభూమి

- **మండలంలోని ప్రజలు జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి**
- **ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసమే ఎల్లవేళల కష్టపడుతున్నారు యంపిపి సుచిత్ర, జెడ్పిటిసి కళావతి ఇతర అధికారులు**



బంగారుపాళ్యం, జనవరి 4,(మనం న్యూస్)ః రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం రాత్రిపగలు ఎల్లవేళల అందుబాటలో ఉండి ప్రజా సేవ చేస్తున్నారని మండల యంపిపి సుచిత్ర ప్రకాష్, జెడ్పిటిసి కళావతిమహేంద్ర అన్నారు.మండలంలోని గత 2 రోజులుగా జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ‘మ్మాయిపల్లి, సదుకుప్పం, సేట్టేరి, పంచాయితీల్లో కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా యంపిపి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజల కోసం చంద్రబాబు నాయుడు మండలంలో, జిల్లాలో, రాష్ట్రంలో సమస్యలను తెలుసుకునేడానికి జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్మిస్తున్నారన్నారు.ఇందులో చంద్రన్న భీమా పథకం, ఆరోగ్య శ్రీ, యన్‌టిఆర్‌గృహలు, రేషన్ కార్డులు, మొదలైన సంక్షేమ పథ కాలు చేపట్టారని కొనియాడారు.అన్నింటిని ప్రజలు సద్వినియోగం ఛేసుకోవాలన్నారు.అనంతరం జెడ్పిటిసి కళావతి మహేంద్ర మాట్లాడుతూ...డ్వాక్రా మహిళల కోసం వడ్డిలేని రుణం, గ్యాస్, ఉచిత విద్యుత్ అందించిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కిందన్నారు.జెడ్పిసిఓ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు కట్టుకొని పిల్లపాపలతో ఆరోగ్యవంతులుగా ఉండాలని జన్మభూమి సభలో మహిళలకు తెలియజేశారు.అనంతరం మహిళలు వారివారి ఇండ్లలో యజమానులకు ఓడిఎఫ్ అనేది వారికి తెలపాలన్నారు.థామస్ మాటాడుతూ...రెతుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెతు రుణామాఫి విడుదల చేసినది తెలిసిందే అన్నారు.ఇందులో 3వ విడత బాగంగా చాలా మందికి వర్థించిందన్నారు.ఎవరికెన వర్థించలేకపోయిన వారి బ్యాంకు ఖాతాలో వేస్తామని జన్మభూమి కార్యక్రమంలో తెలియజేశారు.తహశీల్దార్ మాట్లాడుతూ...కొత్త రేషన్ కార్డులు 800, ఇదివరకే మా రెవెన్యూ ద్వారా అందించామన్నారు.యంపిడిఓ దయానందం మాట్లాడుతూ...మండలంని ఏ సమస్య వచ్చిన వెంటనే మా దఅష్టికి తీసుకువచ్చి పరిష్కారించడానకే జన్మభూమి మాఊరు కార్యక్రమం చేపట్టామన్నారు.తెలుగు దేశం పార్టీ నాగరాజు మాట్లాడుతూ...బిసిలకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల్లో రుణాలు ఇస్తామని చెప్పి పేర్లు నమోదు చేసుకొని బ్యాంకు అధికారులకు ఇవ్వలేకపోవడం బిసిలకు అన్యాయం చేస్తున్నారని వెంటనే బిసి కార్పొరేషన్ అధికారులకు తెలపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శివకుమార్, హౌసింగ్ ఏఈ సదాశివన్, విజయ్ భాస్కర్, వెలుగు మహిళలు, తుంబకుప్పం సిబ్బంది మణి, గీత, అంజలి, ఆరోగ్య మిత్ర, పోలీసులు యస్ఐ నెట్టి కంఠయ్య, సర్పంచులు శారద పలువురు అధికారులు పాల్గొన్నారు.

చంద్రన్న పాలనలోనే అభివృద్ధి సాధ్యం



పలమనేరు, జనవరి4,(మనం న్యూస్)ః చంద్రన్న పాలనలోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కోశాధికారి ఆర్‌వి బోస్ అన్నారు.5వ విడత జన్మభూమిలో భాగంగా గురువారం 10,11,12 వ వార్డులలో జన్మభూమిని నిర్వహించారు.ఈ సందర్భంగా 10వ వార్డుల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బోస్ మాట్లాడుతూ...ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే ప్రగతి పథంలో పయనించాలంటే చంద్రన్న పాలనలోనే సాధ్యమౌతుందన్ని ఆయన తెలిపారు.రేషన్ కార్డులు కానీ, పెన్షన్‌గానీ, ఇండ్ల నిర్మాణాలు గానీ, ఆయనతోనే సాధ్యమౌతుందన్ని గతంలో ఇస్తున్న పెన్షన్ మూడింతలు ఛేసి వృద్దులకు ఆసారగా నిలబడ్డ వ్యక్తి చంద్రబాబే అన్నారు.ఇంకను త్వరలో ఎన్నొ సంక్షేమఇ కార్యక్రమాలు త్వరలో చేపట్టి బీద ప్రజలకు, లబ్ది చేరుకూరేలా ఛేస్తారని ఆయన తెలిపారు.నూతన రేషన్ కార్డులు ఇస్తున్నారని ఇంకను అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకుంటే పరిశీలన చేసి వారికి కూడా ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మున్సిపల్ వెచెర్మన్ చాన్‌భాష, జిల్లా తెలుగుదేశం పార్టీ కోశాధికారి ఆర్‌వి బాలాజీ, మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.ప్రజలు విశేష సంఖ్యలో హాజరెయ్యారు.

చిత్తూరు

ఘనంగా సాయిబాబా ఆలయంలో పూజలు

బంగారుపాళ్యం, జనవరి 4,(మనం న్యూస్)ః మండలంలోని స్థానిక శాంతినగరం సాయిబాబా ఆలయంలో ఆలయ వంశపారధర్మకర్త రాదామ్మ, తదితర సాయిబాబా ఆలయంలో ఆలయాన్ని శుభ్రపరిచి అంగరంగవెభవంగా ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.మండలంలో సత్రం, బంగారుపాళ్యం, కురాప్పల్లి, తదితర గ్రామాల నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో ప్గొని సాయిబాబును దర్శించుకొని తమతమ మోక్కలను తిర్చుకు న్నారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

ఆర్టిసి బస్టాండ్‌ను పరిశీలించిన డిపో మేనేజర్



పలమనేరు, జనవరి 4,(మనం న్యూస్)ః మంగళవారం కొత్త డిపో మేనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రామక్రిష్ణ గురువారం పలమనేరు ఆర్టీసి బస్టాండ్‌ను పరిశిలించారు.ఆర్టీసి బస్టాండ్‌లో బస్సులు నిలుపు క్రమాన్ని దుకాణాలను కంట్రోల్ పాయింట్ రూమును పరిశీలించారు.అధే వింధగా పార్శిల్ సర్వీసు రూమును చూసి తరువాత బస్సు డ్రెవర్లతోమాట్లాడి బస్టాండ్‌లో సౌకర్యాల గురించి ఆరా తీసారు.అధే విధంగా ఆర్టీసి బస్టాండ్‌లోని మరుగుదొడ్లను పరిశీలించి వాటిని ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచాలని ప్రయాణికులకు ఇక్కట్లు లేకుండా చూడాలన్ని ఆయన సూచిం చారు. ఆయనతో పాటు ఆర్టీసి అధికారులు కూఢా పాల్గొన్నారు.

ముద్రగడ పద్మనాభంను కలసిన పలమనేరు నాయకులు



పలమనేరు, జనవరి 4,(మనం న్యూస్)ః గురువారం కాపు నాయకులు ముద్రగడ పద్మానాభం వ్యక్తిగత పని మీద తిరుపతికి రావడంతో పలమనేరుకు చెందిన కాపు నాయకులు ఇంటి మనోహర్ మర్యాద పూర్వకంగా కలిశారు.చిత్తూరు జిల్లా నుండి కాపు రిజర్వేషన్ ఉద్యమం ఉదఅతతంగా నిర్వహించడానికి కఅషి ఛేసిన బలిజ సంఘ నాయకులకు ఆయన కఅతజ్ఞత తెలిపారు.రిజర్వేషన్ 15 శాతం పెంచుకునేందుకు కాపులు, బలిజలు కృషి ఛేయాలన్ని ఆయన ఈ సందర్బంగా కోరారు.ఈ సందర్బంగా ఇంటి మనోహర్ మాట్లాడుతూ...ముద్రగడ పద్మనాభంను పలమనేరుకు రావాలసిందిగా కోరామని త్వరలో వస్తామని హామి ఇచ్చారని తెలిపారు.ముద్రగడ పద్మనాభంను కలిసిన వారిలో ఇంటి మనోహర్‌తోపాటు పలమనేరుకు చెందిన కాపు నాయకులు ఉన్నారు.

3వ రోజు జన్మభూమి మాఊరు కార్యక్రమం

గంగవరం, జనవరి 4, మనం న్యూస్: ఓడిఎఫ్‌లో భాగంగా చిన్నూరు గ్రామంలో 170 ఇండ్లు ఉన్నాయి.అందులో 80 ఇండ్లకు ఇది వరకే మరుగుదొడ్లు నిర్మించివున్నారు.ఐహెచ్‌హెచ్‌యల్ ద్వారా 75 ఇండ్లకు మరుగుదొడ్లు నిర్మించడమైనది.జన్మభూమిలో భాగంగా ఈ రోజు హెచ్.యం పుష్పరాజు స్వచ్చదూత నారాయణ రెడ్డి, సిఆర్‌పి గాయత్రి మిగిలిన 15 ఇండ్లకు వెళ్ళి మరుగుదొడ్లు నిర్మించాలని అవగాహన కల్పించారు.

చిత్తూరు

తిమ్మేజుపల్లి అంగన్‌వాడీ ఆదిలక్ష్మీకి శ్రీమంతం

- యంపిపి సుచిత్రప్రకాష్, జెడ్పిటిసి కళావతి మహేంద్ర



బంగారుపాళ్యం, జనవరి 4,(మనం న్యూస్)ః మండలంని జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా తిమ్మేజుపల్లి, 'హ్మాయి పల్లి, సదకుప్పం, సేటేరి, గ్రామాలలో అంగన్‌వాడీ వర్కర్లకు గురువారం శ్రీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా మండలంలో ఈ నెల 2వ తేది నుండి 11వ తేది వరకు జరుగు జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంగన్‌వాడీ పిల్లలకు అందుబాటలో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకే కృషి ఛేయాలన్ని యంపిపి, జెడ్పిటిసి సూచనలు, సలహాలు అంద జేశారు.అలాగే ప్రతి అంగన్‌వాడీ కార్యక్తలు ఎల్లవేళ్ళల ముందు ఉండి గర్భవతులకు పౌషక ఆహారం అందించనందుకు శ్రీమంతంతోపాటు వారిని అభినందించారు.ఇందులో భాగంగా గర్భవతి తల్లులు ప్రతి ఒక్కరు మంచి బోజనం తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉంటా రన్నారు.ఈ కార్యక్రమం పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటపొలాలపె గజ రాజుల దాడి

- సుమారు లక్షరూపాయిలు ఆస్తి నష్టం



బంగారుపాళ్యం, జనవరి 4,(మనం న్యూస్)ః మండలంలోని టేకుమంద గ్రామ పంచాయితీ పరిధిలో బుధవారం రాత్రి టేకుమంద గ్రామంలో షణ్ముగం అనే రెతు పంటలపె దాదాపు 6 గజరాజులు ఒక్క చిన్న పిల్ల పొంటపలాలపె దాడి చేసిన సంఘటనే తెలిసిందే షణ్ముగం రెతు టమోట, మిరప, వరి, పంటలను వేసుకొని పంటలు పండిస్తున్నాడు.ఈ పంటలు రాత్రపూట గజరాజులు దాడులు చేస్తు పోతునన్నాయి.నష్టపోయిన షణ్ముగం భార్యబిడ్డలు ఏడుస్తూ స్థానిక అధికారులకు, రెవెన్యూ అధికారి తహశీల్దార్ మురళీ ఓ వినతిపత్రాన్ని అంద జేశారు.అధికారులు పంటపొలాలను పరిశీలించి నష్టపరిహారం అందే విధంగా పె అధికారులకు నివేదికులు పంపుతామన్నారు.గత 6 నెలలకు ముందు మొగిలీ, మొగిలీవారిపల్లి, పాలమాకులపల్లి, తుంబ, రాగిమానుపేట, తుమ్మకుప్పం, బండ్లదొడ్డి, తదితర గ్రామాల్లో కూడా గజ రాజులు దాడులు చేస్తున్నాయి.దాడులు చేసిన పంటలను ఫారెస్టు అధికారులకు కొంతమందికి చెక్కుల ద్వార అందజేశారు.మరో కొంత మంది నష్టపోయిన రెతులను పట్టించకపోవడం దారుణమన్నారు.ఇందులో బంగారుపాళ్యం ఫారెస్టు అధికారులు రోజురోజుకు నష్టపోతున్న రెతులను పట్టించుకోవడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

జగన్ పాదయాత్రకు భారీగా తరలిన పార్టీ శేణులు

శాంతీపురం, జనవరి 04, మనం న్యూస్: ప్రతిక్షనేత, వైఎస్ఆర్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపడుతున్న ప్రజా సంకల్ప యాత్రకు మండలానికి చెందిన వైకాపా నేతలు భారీగా తరలివెళ్లారు. కుప్పం నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్రమౌళి పిలుపు మేరకు సీనియర్ నాయకులు ఇ.నారాయణరెడ్డి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు వెళ్లారు. పాదయాత్రకు వాహనాల్లో వెళ్లిన వారందరికి భోజనం, నీళ్ల ప్యాకెట్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపార వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనం తరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహంకు పూలమాలలు వేసి నివాళ్ళ ర్పించి, ప్రజా సంకల్ప యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కుప్పం ఇన్‌చార్జి చంద్రమౌళి, ఎంపీటీసీ సభ్యులు క్రిష్ణమూర్తి, రామక్రిష్ణారెడ్డి, సంపంగి, భాస్కర్, నాయకులు ఏవీ జయరాం, చంగ ప్ప, గంగాధరం, టైలర్ మురళీ, ఉమాపతి, సోమారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, చలపతి, పీసీ వెంకటేశు తదితరులు ఉన్నారు

పేదరికం లేని సమాజ స్థాపనకు కృషి





అబకలదొడ్డిలో అంగన్‌వాడి పాపకు బాలాంమృతం తినిపిస్తున్న ఎమ్మెల్సీ..

శాంతీపురం, జనవరి 04, మనం న్యూస్: రాష్ట్రంలో పేదరికం లేని సమాజ స్థాపనకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వంద శాతం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, సీడీసీఎంఎస్ చేర్మెన్ శ్యామరాజు, మండలపార్టీ అధ్యక్షుడు విజయరామిరెడ్డి కోరారు. గురువారం మండల పరిధిలోని అబకలదొడ్డి, తుమ్మిశి, నడింపల్లె పంయామతీల్లో జన్మభూమి మా ఊరు గ్రామ సభలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా ఎదగాలంటే కుటుంబంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడంతో పాటు కనీసం ఇక్కరు ఇద్దరు విద్యావంతులై ఉండాలన్నారు. అందుకోసం తప్పని సరిగా ప్రతి కుటుండం మరుగుదొడ్డి కలిగివుండి వనియోగించుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను అన్నింటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అర్హులై పలువురు విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, చంద్రన్న భీమా అందజేశారు. అలాగే రాబోవు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం అందిస్తున్న చంద్రన్న కానులను పంపిణీ చేశారు. తుమ్మిశి ఐటిఐకి పరిక్షా కేంద్రం రావడానికి కృషి చేసిన ఎమ్మెల్సీ, వైస్ ఎంపిపి ఉదయ్ కుమార్‌ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పుష్ప, సీఎం పీఏ మనోహర్, రెస్కో మాజీ వైస్ చేర్మెన్ చలపతి స్వామి,మండల పార్టీ అధ్యక్షుడు విజయరామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్, ఎంపిడివో సత్యనారాయణ, తహశీల్దారు శ్రీనివాసులు, ఎస్ఐ వెంకటశివకుమార్, రెస్కో డైరెక్టర్లు విశ్వ, జయరామిరెడ్డి, వెంకటేశు, ఏఎంసీ డైరెక్టర్లు నాగభూషణం, రామక్రిష్ణప్ప, గోవిందరాజులు, బసవరాజు, స్థానిక సర్పంచులు మురళీ, నారాయణప్ప, ఎంపీటీసీ సభ్యులు రామచంద్రప్ప, నాగరాజు, నాయకులు ఉయ్యాల జయరామిరెడ్డి, కేశవులు, శేఖర్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో అసంతృప్తి సెగలు



మస్యలపై నిలదీస్తున్న వైకాపా నేతలు



అర్జీలు ఇస్తున్న సిపిఎం నేతలు

శ్రీకాళహస్తి ,జనవరి4, మనం న్యూస్ః శ్రీకాళహస్తి మున్సిపాల్టీలో గత మూడు రోజులుగా జరుగుతున్న జన్మభూమి వార్డు సభల్లో అధికార పార్టీ నేతలకు, అధికారులకు ప్రతి పక్షాల నుంచి నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. మున్సిపాల్టీలోని 9,10,11,12 వార్డుల్లో గురువారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరేంగా 9వ వార్డులో జరిగిన జన్మభూమి సభలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మిద్దెల హరి, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ బాలక్రిష?య్య మాట్లాడుతూ శ్రీకాళహస్తిని అమ త పట్టణంగా మార్చామని వందకోట్ల నిధులు వస్తాయని పేర్కొన్నారని ఇప్పటి వరకు ఎంత నిధులు వచ్చాయి... ఎక్కడెక్కడ ఖర్చు చేసారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై స్పంధించిన నేతలుఏడు కోట్లతో స్వర్ణముఖినదికి ఇరువైపులా రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ నిధులను ఎందుకు మున్సిపల్ బడ్జెట్‌లో చేర్చలేదని ప్రశ్నించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని, తగిన చర్యలు తీసుకోవాలని బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి తనయుడు సుధీర్‌రెడ్డికి సూచించారు. ముఖ్యంగా జయరాంరావువీధిలో పరిస్థితి దారుణంగా ఉందని పేర్కొన్నారు. దరఖాస్తులు ఇచ్చిన పేదలకు తిరిగి ఎందుకు ఎండార్స్‌మెంట్ ఇవ్వడంలేదని ప్రశ్నించారు. రేషన్‌కార్డులు, ఫించన్ల విషయమై నిలదీశారు. తదుపరి సుధీర్‌రెడ్డి జిందాబాద్ అని టిడిపి నేతలు స్లోగన్స్ ఇవ్వగా, జైజగన్ జై మధుసూధన్‌రెడ్డి అంటూ వైకాపా నేతలు నినాదాలు చేశారు.

సమస్యలు పరిష్కరించలేని సభలెందుకు : సిపిఎం

ప్రజా సమస్యలు పరిష్కరించలేని జన్మభూమి సభలెందుకని సిపిఎం నేతలు ప్రశ్నించారు. మున్సిపాల్టీలోని 11 వార్డులోని సంతమైదానంలో జరిగిన జన్మభూమి సభలో అధికారులను నిలదీశారు. సంతమైదానంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ఒక్క హామిని నెరవేర్చకుండా సభలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కుమార్, కుప్పమ్మ, ఈశ్వరయ్య, మూర్తి, వెంకేటశు, సరస్వతమ్మ, వల్లెమ్మ పలువురు పాల్గొన్నారు.

ఆలయ సూపరిండెంట్ ధనపాల్‌పై సస్పెన్షన్ వేటు

శ్రీకాళహస్తి ,జనవరి4, మనం న్యూస్ః శ్రీకాళహస్తీశ్వరాలయంలో సూపరిండెంట్‌గా పనిచేస్తున్న ధనపాల్‌ను సస్పెండ్ చేస్తూ ఇఓ బ్రమరాంబ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయంలోని అన్నదానం, ప్రసాదాల కౌంటర్ సూపరిండెంట్‌గా ఉంటున్న ధనపాల్ అన్నదానం డొనేషన్ కౌంటర్ నుంచి రూ.24500 తీసుకుని ఇప్పటికి చెల్లించనట్టు ఇఓ తనిఖీల్లో బయటపడింది. అదేవిధంగా ప్రసాదాల కౌంటర్ నుంచి రూ.3 వేల వరకు లడ్డు, వడ తీసుకుని మూడు నెలలు అవుతున్నా ఇప్పటికీ చెల్లించకపోవడం ఇఓ ద ష్టికి వచ్చింది.

జగన్ పాదయాత్రను విజయవంతం చేయండి

శ్రీకాళహస్తి, జనవరి4 ,మనం న్యూస్ః వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రజా సంకల్పయాత్రను శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు క షి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బియ్యపు మధుసూధన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందరేంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం జగన్ పండుగలను సైతం పట్టించుకోకుండా పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు జిల్లాలో జరుగుతున్న పాదయాత్ర శ్రీకాళహస్తిలో కూడా కొనసాగుతుందని అందరూ కలిసికట్టుగా పనిచేసి పాదయాత్ర విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అంజూరు శ్రీనివాసులు, పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్షులు మిద్దెల హరి, గుమ్మడి బాలక్రిషయ్య, కొట్టెడి మధు, వడ్లతాంగల్ బాలాజీప్రసాద్‌రెడ్డి, వయ్యాల క్రిష్ణారెడ్డి, పురుషోత్తంగౌడ్, చిలకాగోపి, మున్నా, శంకర్, రవి, మాధవయ్య, పసల కుమారస్వామి, మురళీయాదవ్ పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బియ్యపు మధు


మరుగు దొడ్డి నిర్మించుకోండి - బ్యాంకు రుణాలు పొందండి

సోమల, జనవరి 04, మనంన్యూస్ః 5 వ విడత జన్మ భూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈరోజు సోమల మండలం నకు చెందిన ఎస్. నడింపల్లె లో సమావేశం నుఏర్పాటు చేశారు. ఈ సమావేశం నకు గ్రామ సర్పంచి శ్రీ ముని చంద్రయ్య అధ్యక్షత వహించారు. ఈయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ.కార్యక్రమం ప్రజల కు ఏంతో ఉపయోగకరంగా ఉందనీ ,వారికి గల సమస్యలను. జన్మభూమి కార్యక్రమంలో తెలియజేసిన పరిష్కరం చేయగలరని తెలిపారు. ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మహిళలు అందరూ ఇంటిలో మరుగుదొడ్డి ని నిర్మించు కోవాలని ,లేకుంటే డ్వాక్రా రుణాలను మంజూరు కావడం కష్టమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమనికి. హాజరైన రాష్ట్ర పంచాయతీ రాజ్ సెక్రటరీ శ్రీ సోమల సురేష్ గారు మాటాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కాపులకు న్యాయం చేయలేదు. కానీ ప్రస్తుత మన ముఖ్యమంత్రి గారు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కాపులను. బి.సి. కులం లోకి మార్చి 5శాతం. రిజర్వేషన్లు కల్పించడం చరిత్రలోనే ఆయన పేరు చిర స్థాయిగా ఉంటుందన్నారు. అలాగే ఈసమావేశం నకు సర్పంచులు శ్రీనివాసులు గారు. హరినాథ్ గారు. జిల్లా తెలుగుదేశం కార్యదర్శి. శ్రీ వై.సాంబయ్య గారు. ఎంపీపీ కళావతి, జడ్పీటీసీ విమల, తాసిల్దార్ లక్ష్మీ ప్రసన్న, ఎంపీడీఓ శ్రీవాసులు గారు ,మరియు విద్య ,విద్యుత్. వైద్య ఆరోగ్య నిపుణులు అందరూ కలిసి పాల్గొన్నారు. వీరితోపాటు కార్యకర్తలు. మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ముద్రగడను కలిసిన శ్రీకాళహస్తి నేతలు

- 27న జరగనున్న సభపై చర్చ



శ్రీకాళహస్తి ,జనవరి4, మనం న్యూస్ః కాపు ఉద్యమనేత ముద్రగడ్డ పద్మనాభంను వైకాపా జిల్లా అధికార ప్రతినిధి, కాపు ఉద్యమ నాయకులు అంజూరు శ్రీనివాసులు కలిశారు. తిరుపతి పర్యటన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ముద్రగడ్డను అంజూరు శ్రీనివాసులు కలిశారు.ఈ సందరేంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. శ్రీకాళహస్తి పట్టణంలో ఈ నెల 27న ముద్రగడ్డ బహిరంగ సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో అంజూరు శ్రీనివాసులతో చర్చించారు. సభ విజయవంతానికి కాపులంతా కలిసి క షి చేయాలని ముద్రగడ్డ పేర్కొన్నారు. శ్రీకాళహస్తిలో జరిగే సభకు కాపులు వేలాది సంఖ్యలో తరలిరావాలని పిలుపు నిచ్చారు.

తొట్టంబేడు మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం



తొట్టంబేడు ,జనవరి4, మనం న్యూస్ః తొట్టంబేడు మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని జిల్లా ఒలంపిక్ అధ్యక్షులు, ఎంఎల్ ఎ తనయుడు బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పూడి, శేషమనాయుడుకండ్రిగ, ఇలగనూరు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందరేంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు పేదలకు పంపిణీ చేశారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికే జన్మభూమి కార్యక్రమం ప్రవేశపెట్టామని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు మునిరాజనాయుడు, గురవయ్యనాయుడు, చెంచయ్యనాయుడు పలువురు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన సర్పంచి సోమాపురం మురళీ



శాంతీపురం, జనవరి 04, మనం న్యూస్:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మండల పరిధిలోని 64పెద్దూరు గ్రామ పంచాయతీ సర్పంచు సోమాపురం మురళీ గురువారం కలుసుకున్నారు. తమ ప్రియతమ నేత చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం కలికిరి మీదుగా సాగుతున్న పాదయాత్రలో తన అనుచరవర్గంతో పాటు కలుసుకున్నారు. ఈ సందర్భంగా జగనన్నకు సంఘీభావంగా సుమారు 5కిలోమీటర్ల దూరం ఆయనతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ స్థితిగతుల గురించి జగన్‌తో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి బహుమతిగా ఇస్తామని చెప్పామన్నారు.

కొంగనపల్లిలో జన్మభూమి-మావూరి కార్యక్రమం

రామకుప్పం, జనవరి4, మనంన్యూస్ ః రామకుప్పం మండలం కొంగనపల్లి గ్రామపంచాయతి నందు షెడ్యూల్ ప్రకారం 5వ విడత జన్మభూమి కార్యక్రమం 4వతేది గురువారం ఉదయం 10గంటల నుండిసర్పంచ్,ఎం.పి.హేమలతాఆంజనేయరెడ్డి,జడ్.పి.టి.సి.మునసావ్మి,నొడల్‌అదికారిసుబ్రమణ్యం.ఎం.పి.డి.ఒ.శివప్రసాద్.తహసిల్దార్ ఖాదర్ షరీఫ్,ఎస్.ఐ.సురెశ్,జిల్లామారెొకేడ్ వైస్ చైర్మెన్ వరలక్ష్మి,శ్రీనివాసులురెడ్డి,పి.హెచ్,సి,చెర్మెన్‌పి.వి.సీతాపతి.డాక్టర్,నందిని.వెస్ఎం.పి.పిబార్గవిచిన్నిక్రిశ్న,ఎ.పి.యం,శ్రీనివాసమూర్తి,ఇ,ఒ,ఆర్డి,ఒ.చిన్నరెడ్డయ్య,వ్యవసాయాదికార్లు,షణ్మగం,శివశంకర్, అద్యక్స తన జరిగినది గంట్లరెడ్డి,ఎం,ఆంజనేయప్ప,పంచాయితిసభ్యలు ప్రజలు పాల్గొని వినతులు సమర్పించారు.

దినఫలం (జనవరి 5)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగంలో మీకు ప్రాధాన్యం పెరుగుతుంది. వేతనాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలి.

వృషభం (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

వ్యాపారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉంది. ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. పైఅధికారుల నుంచి మాట పడే అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

పైఅధికారులు మీ మీద నమ్మకంతో మీకు కొన్ని ముఖ్యమైన పనులు అప్పగించే అవకాశం ఉంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో మార్పులు చేర్పులకు అవకాశం ఉంది. ఆరోగ్యం జాగ్రత్త. ఆదాయానికి లోటు ఉండదు. మీ సహాయం పొందిన బంధువులు ముఖం చాటేస్తారు. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమ వ్యవహారాలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

స్థాన చలనానికి, ప్రయాణాలకు అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలకు మాత్రం ఇది సమయం కాదు. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు అదుపు తప్పుతాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. కోర్టు కేసులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి. ప్రేమలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

సహచరులు, సన్నిహితుల నుంచి సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో కాస్తంత ఒత్తిడి తగ్గుతుంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆదాయం బాగానే ఉంటుంది.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, బంధువుల రాకపోకలతో ఖర్చులు పెరుగుతాయి. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధ అవసరం. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయానికేమీ లోటుండదు కానీ, ఖర్చులు మీద పడతాయి. ఉద్యోగం మారే సూచనలున్నాయి. బంధువులతో వాగ్వాదాలు తలెత్తుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఆర్థికంగా బాగానే ఉంటుంది. ప్రమోషన్ మీద బదిలీకి అవకాశం ఉంది. బంధువుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ప్రేమలక, పెళ్లి సంబంధాలకు సమయం అనుకూలంగా ఉంది. ఆదాయం తగ్గే అవకాశ ం ఉంది. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. దూర ప్రయాణాలు సంభవం. వ్యాపారులకు బాగుంది.

పెనగలూరులో జన్మభూమి మాఊరు



లబ్దిదారులకు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ



సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

పెనగలూరు, జనవరి 4 (మనం న్యూస్):పెనగలూరు మండలంలోని ఓబిలి, సింగనమాల పంచాయతీలలో జన్మభూమిమాఊరు కార్యక్రమం మాజీ ఎమ్మెల్సీ, టిడిపి అధ్యక్షులు బత్యాల చెంగల్ రాయుడు ఆధ్వర్యంలో గురువారం జరిగింది.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటుబడ్జెట్ లో ఉన్నప్పటికీ రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పేదలుకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, అహర్నిశలు కృషిచేసి పేదల అభివృద్దికి పాటుపడుతున్నారన్నారు. వృద్దాప్య, వితంతు ఫించన్లతో పాటు డ్వాక్రారుణాలు అందజేసిన ఘనత రాష్ట్రముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అంతేకాకుండా పేదవారుకూడా ఘనంగా పండుకలు జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండుగలకు చంద్రన్న కానుకలు అందజేసిన ఘనత రాష్ట్రముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా పశువైద్యసిబ్బంది ప్రత్యేక క్యాంపు నిర్వహించి పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. చివరిగా చిన్నారులు నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి :సతీష్‌రెడ్డి

పులివెందుల జనవరి 04 మనం న్యూస్ : ప్రజల సమస్యలను ఎక్కడిక్కడే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మాజీ శాసనమండలి డిప్యూటి చైర్మెన్ ఎస్‌వీ సతీష్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 20,21 వార్డులలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సతీష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించు కొనేందుకు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని వారు సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించేందుకు ఈ జన్మభూమి కార్యక్రామన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల వద్దకే అధికారులు వచ్చి మీ సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. ఈ జన్మభూమిలో అర్హులైన వారికి వృద్ధ్యాప్య, వితంతు, వికలాంగు, రేషన్‌కార్డులను, పక్కాగృహాలను మంజూరు చేశామన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధికోసం రేయిబవళ్లు కష్టపడుతున్నారని ఆయన ఆదర్శంగా తీసుకొని ప్రతి అధికారి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చెయ్యాలన్నారు. అనంతరం ప్రజల వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మధుసూదన్‌రెడ్డి, వార్డుల కౌన్సిలర్లతో పాటు ఇతర శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



అలాగే పులివెందుల రూరల్ మండల పరిధిలోని రాగిమాను పల్లెలో జన్మబూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్‌వీ ప్రసాద్, ఎంపీడీవో అక్రమ్‌భాషా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ కథా శిబిరానికి సిల్వర్‌బెల్స్ విద్యార్థుల ఎంపిక

రైల్వేకోడూరు, జనవరి 4 (మనం న్యూస్): గుజరాత్‌లో ఈనెల 26 నుండి 13వ తేది వరకు శ్రీ వేదిక్ మిషన్ ట్రస్టు ఆధ్వర్యంలో జరగనున్న 20వ రాష్ట్రీయ కథా శిబిరానికి సిల్వర్‌బెల్స్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఎం.వి.కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరానికి కడప జిల్లా నుంచి 20 మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో జె.హర్షవర్ధన్‌రెడ్డి,ఎ.జశ్వంత్ అనే 9వ తరగతి విద్యార్థులు సిల్వర్‌బెల్స్ విద్యార్థులు కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ శిబిరానికి ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటుప్రధానాధ్యాయులు అభినందించారు.

వర్గపోరుల మధ్య జరిగిన జన్మభూమిమాఊరు

ఓబులవారిపల్లె, జనవరి 4 (మనం న్యూస్):స్థానిక మంగళంపల్లె గ్రామంలో బిసిఆర్, కస్తూరి నాయకులకు చెందిన అధికార పార్టీకి చెందిన వర్గాల మధ్య జన్మభూమిమా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మరుగుదొడ్లు సమస్యలను గురించి బిసిఆర్ వర్గీయులు సభలో అధికారులను, నాయకుల పనితీరును నిలదీశారు. జడ్‌పిటిసి రమణ మాట్లాతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెడుతుంది ఏ ఒక వర్గానికనేది ఉండదని అందరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పరిపాలన జరుగుతుందన్నారు. వర్గాల మధ్య విభేదాలు జరగకుండ సర్దిచెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పశువైద్యశాఖ సిబ్బంది, ఆరోగ్య, వైద్య సిబ్బసింది, వ్యవసాయశాఖ, ఆర్థికశాఖ సిబ్బంది, మాజీ కేంద్ర మంత్రి సాయిప్రతాప్, మండల స్పెషల్ ఆఫీసర్ రవీంద్రనాధ్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చిన్నరాయుడు, గ్రామ ప్రజలు, సర్పంచ్ పాల్గొన్నారు.

సైకిలింగ్‌తో ఆరోగ్యాన్ని కాపాడుకోండి

రైల్వేకోడూరు, జనవరి 4 (మనం న్యూస్):సైకిలింగ్ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రత్యేక రక్షక దళం కమాండెంట్ బి.వి.రామిరెడ్డి అన్నారు. గురువారం ఎస్‌పిఎఫ్ సిబ్బంది నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీ మధ్యాహ్నం 2 గంటలకు కోడూరుకు చేరుకొంది. స్థానిక సిఐ సాయినాధ్, ఎస్ఐ భక్తవత్సలం, ఎస్‌పిఎఫ్ సిబ్బంది వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమాండెంట్ రామిరెడ్డి మాట్లాడుతూ సైకిల్ తొక్కడం ద్వారా ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ చేపట్టవచ్చని, వాహనాలు నడపడం ద్వారా కాలుష్యంతో పాటు అనారోగ్యాలకు గురవుతున్నారని వాటిని నివారించేందుకు సైకిల్ తొక్కే విధంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని గత డిసెంబరు 27న శ్రీకాకుళం నుంచి ప్రారంభించామని జనవరి 7వ తేది అనంతపురంకు చేరుకొంటామని అన్నారు. దాదాపు 1168 కిలో మీటర్లు ఈ ర్యాలీ కొనసాగుతుంది గురువారం నెల్లూరు జిల్లా నాయుడుపేట నుంచి దాదాపు 100 కిలో మీటర్లు రైతుల ద్వారా కోడూరుకు చేరుకొన్నామని అనాన్రు. ప్రత్యేక రక్ష దళం, 65 మంది సిబ్బంది ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని అన్నారు. ఎస్‌పిఎఫ్ అడిషనల్ డిజి మాదిరెడ్డి ప్రతాప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ మనోహర్, శంకర్‌రావు, ఇన్‌స్పెక్టర్ ఎన్.వి.రాజు, ఎస్ఐ పద్మనాభం, సిబ్బంది పాల్గొన్నారు.

కొండమాచుపల్లిలో జన్మభూమిమాఊరు

ఒంటిమిట్ట, జనవరి 4 (మనం న్యూస్):మండలపరిదిలోని కొండమాచుపల్లి గ్రామంలో స్పెషల్ అధికారి కృష్ణయ్య ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా పలువురు ప్రజలు వారివారి సమస్యలను అర్జీలరూపంలో అధికారులకు సమర్పించారు. ఈ సందర్బంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రం లోడుబడ్జెట్‌లో ఉన్నప్పటకీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రజలు అభివృద్దికోసం పలు పథకాలను ప్రవేశపెడుతున్నారని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఊటుకూరులో జన్మభూమి మాఊరు

రాజంపేట,జనవరి 4 (మనం న్యూస్):రాజంపేట మండలంలోని ఊటుకూరు గ్రామంలోని జడ్పిహిచ్ఎస్ పాఠశాలలో గురువారం జన్మభూమి మాఊరు కార్యక్రమం ప్రభుత్వ విప్, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఎద్దులబండిలో ఊటుకూరుకు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లోటుబడ్జెట్ లో ఉన్నప్పటికీ రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునా యుడు పేదలుకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, అహర్ని శలు కృషిచేసి పేదల అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. వృద్ధాప్య, వితంతు ఫించన్లతో పాటు డ్వాక్రారుణాలు అందజేసిన ఘనత రాష్ట్రముఖ్య మంత్రికే దక్కుతుందన్నారు. అంతేకాకుండా పేదవారుకూడా ఘనంగా పండుకలు జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండుగలకు చంద్రన్న కానుకలు అందజేసిన ఘనత రాష్ట్రముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా పలువురు గర్బవతులకు ప్రభుత్వవిప్‌తోపాటు టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమకుమారి శ్రీమంత కార్యక్రమాలు నిర్వహించి గర్బవతులకు పసుపుకుంకుమ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో వీరబ్రహ్మం,పలువురు ప్రజాప్రతినిధులు,పలుశాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వవిప్

నడిరోడ్డుపై మురికినీరు

పట్టించుకోని అధికారులు

బద్వేలు ,జనవరి04 (మనం న్యూస్):పట్టణంలోని సిద్దవటం రోడ్డులోని



సుమిత్రానగర్‌లో డ్రైనేజి స్థంబించడంతో ఆ కాలువలో వచ్చే నీరు నడిరోడ్డుపై ప్రవహిస్తూ ఆ మురికి నీరు మొత్తంఎస్సీ కాలనీ రామాంజనేయనగర్ నడిరోడ్డుపై స్తంభించడంతో ఆ ప్రాంతంలో ఉండే నివాసకులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులకు గురికావలసిన పరిస్థితి ఏర్పడిందని కాలనివాసులు వాపోతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాలలో డ్రైనేజీనీరు స్థంబించడంతో దుర్వాసనతో దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాలకు గురికావలసిన పరిస్థితి ఏర్పడుతుందని ముఖ్యంగా విషజ్వరాలు వస్తే 10 రోజులపాటు చికిత్సలు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికి అనేక దఫాలుగా మున్సిపల్ అధికారులకు తెలిపినా పట్టించుకున్నపాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బ్రహ్మంసాగర్ పైపులైన్ కోసం తీసిన గుంతలను అలాగే వదిలేయడంతో బాగా ఉన్న సీసీరోడ్డు గుంతలమయంగా మారిపోయిందని, కనీసం మరమ్మతులకు కూడా నోచుకోక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. రాజకీయనాయకులు ఎన్నికల సమయంలో వార్డులలోకి ఓట్లకోసం వచ్చినపుడు వార్డులలో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం అని చెబుతారే తప్ప ఎన్నికల అనంతరం ఆవార్డు వైపు కన్నెత్తి కూడా చూడరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రధాని నరేంద్రమోడి ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛభారత్‌పై ప్రత్యేక అవగాహన కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు ఏర్పాటుచేయాలని చెబుతున్నా ఆ మాటలు ఏమాత్రం లెక్కచేస్తున్నారనేందుకు ఈ రోడ్డు నిదర్శంగా కనపడుతోంది. ముఖ్యంగా పందుల సంచారం తీవ్రమై చిన్న పిల్లలపై దాడులు చేయడం , ఇండ్లలోకి చొరబడడంతో పందుల వలన అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి దాపురించిందని ప్రజలు వాపోతున్నారు.

పెంచలయ్య, మాజీ కౌన్సిలర్



ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా చర్యలు శూన్యం :కాలనీలో మురుగునీరు తొలగించి ప్రజలను ఇబ్బందులనుంచి కాపాడాలని పలుమార్లు మున్సిపల్ వారికి విన్నవించినా ఫలితం శూన్యం. ముఖ్యంగా దోమల వ్యాప్తి అధికమైందని, చీకటిపడిందంటే దోమల వ్యాప్తితో బయటకు రావాలన్నా, కిటికీలు తెరవాలన్నా బయపడే స్థితికి చేరుకున్నామన్నారు. గతంలో పలుమార్లు మరమ్మతులు చేపట్టినా అది తాత్కాలికంగా ఉంటూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

చంద్రన్న కానుకలు సద్వినియోగం చేసుకోండి:ఎంపీటీసీ రామయ్య



బ్రహ్మంగారిమఠం ,జనవరి04 (మనం న్యూస్):ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పేదలు పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రన్న కానుకల పేరిట రేషన్‌కార్డు దారులకు వస్తువులు అందజేస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ రామయ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రతి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి రేషన్‌కార్డు దారునికి ఉచితంగా చంద్రన్న కానుకలు అందేలా చూస్తున్నారని ఇది సంతోషించదగ్గ విషయమన్నారు. మండలపరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రేషన్‌కార్డు దారులు చంద్రన్న కానుకలను తీసుకోవాలని ఈసందర్భంగా ఆయన తెలిపారు. ఇందులో భాగంగా మండలంలో రేషన్‌షాపు డీలర్ బింగి రామసుబ్బయ్య శుక్రవారం చంద్రన్న కానుకలను పలువురికి పంపిణీ చేశారు.

సమస్యలు పరిష్కరించనపుడు జన్మభూమి ఎందుకు

బద్వేలు ,జనవరి04 (మనం న్యూస్):ప్రజల సమస్యలు పరిష్కరించనపుడు జన్మభూమి కార్యక్రమం ఎందుకంటూ సీపీఎం పట్టణ కార్యదర్శి పి.వి.రమణ పేర్కొన్నారు. గురువారం 9,10,11వార్డులకు సంబంధించి పూసలవాడలో జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లఆడుతూ సుందరయ్య కాలనీలో 2వేల కుటుంబాలు ఉన్నప్పటికి వారికి సరైన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే గతంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాలలో పేదలు పెట్టుకున్న అర్జీలను ఇంకా పరిష్కరించని అధికారులు, ఇప్పుడు మరళా 5వ విడత జన్మభూమి నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంతేకాకుండా పేదలు నివాసమున్న ప్రాంతాలలో బ్రహ్మంసాగర్ కుళాయి కనెక్షన్ పేదలకు ఉచితంగా ఇవ్వాలని పేర్కొన్నారు. అర్హులైన పేదలు, వితంతువులు, వృద్ధులకు పెన్షన్లు అందజేయాలన్నారు.

16 సంవత్సరాల నుంచి నివాసముంటున్న పేదలకు తక్షణమే ఇంటిపట్టాలు మంజూరు చేయాలన్నారు. మరుగుదొడ్లపై జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చాంద్‌బాష, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చిన్ని, షరీఫ్, సీపీఎం నాయకులు రవి, వరకుమార్, బ్రహ్మయ్య, సుబ్బారావు, పీరా, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

కడప

నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

పెనగలూరు, జనవరి 4 (మనం న్యూస్):నేటినుంచి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో గౌరీశంకర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని , ఇందులో తాలుకాస్థాయిలో క్రికెట్ టీమ్‌లుఆడటం జరుగుతుందని, నేటి ఉదయం 9.00గంటలు నుండి ఆటలు ప్రారంభం అవుతాయని కార్యనిర్వహకులు మల్లయ్య, పవన్ కుమార్, అజమ్‌తుల్లాలు తెలిపారు.

8వ తేదీనుండి వేంపల్లే జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

పులివెందుల జనవరి 04 మనం న్యూస్ :సంక్రాంతి పండుగ సందర్భంగా వేంపల్లెలో ఈ నెల 8వ తేదీనుండి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలు స్థానిక తలిశెట్టి సుబ్రమణ్యం జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైధానంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే జట్లు ఎంట్రీ రుసుము రూ.600 చెల్లించి తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీలలో గెలిచిన వారికి మొదటి బహుమతి కింద రూ.20,116 వేలను రెండవ బహుమతి కింద రూ.10,116 వేలను,మూడవ బహుమతి కింద రూ.5,116 వేలతో పాటు మంచి ప్రతిభ కనపర్చిన ఆటగాళ్లకు బహుమతులు ఇస్తామన్నారు.పూర్తి వివరాలకు 9849427964, 9885793954 నంబర్లకు సంప్రదించాలన్నారు.

చైతన్య డిగ్రీ కళాశాలకు రూ.6 లక్షలు జరిమానా

పులివెందుల జనవరి 04 మనం న్యూస్ :యోగివేమన యూనివర్సిటీ పరిధిలోని 6 డిగ్రీ కళాశాలలకు ఫోర్జరీ పత్రాలను సమర్పించినందుకు జరిమాన విధించారు. వివరాల్లోకి వెళ్తే తమ కాలేజీల నమోదు ప్రక్రియలో అఫిలియేషన్ ప్రక్రియకు ఫోర్జరీ పత్రాలను సమర్పించినట్లు వైవీయూ అధికారుల విచారణలో వెల్లడి కావడంతో ఒక్కొక్క కళాశాలకు రూ 6 లక్షలు చొప్పున జరిమాన విధించారు. కడపలోని శ్రీహరి డిగ్రీ కళాశాల, ప్రొద్దుటూరులోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాల, రాణి తిరుమళదేవి కళాశాల, పులివెందులలోని చైతన్య డిగ్రీ కళాశాల, రాయచోటిలోని షిర్డీసాయి, వైవీ నాగిరెడ్డి డగ్రీ కళాశాలలకు యోగీ వేమన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ జరిమాన విధించారు.

నిరుపయోగంగా పంచాయతీ కార్యాలయం

ఓబులవారిపల్లె, జనవరి 4 (మనం న్యూస్):మండలంలోని మంగంపేట పంచాయతీ కార్యాలయం నిరుపయోగంగా గత కొన్ని నెలలుగా కొత్త భవనం ప్రారంభోత్సవానికి నోచుకోకుండ ఉంది, పంచాయతీ కార్యాలయం కోసం లక్షలు ఖర్చు చేసి ఎపిఎండిసి సంస్థ వారు కట్టించారు. కాని అద్దెభవనంలోనే పంచాయతీ కార్యాలయం నడిపిస్తూ అద్దె భవనానికి ఎపిఎండిసి సంస్థవారు నెల నెల అద్దెను చెల్లిస్తున్నారు.ఎందుకు చెల్లించాలి,కొత్త భవనం ప్రారంభిస్తే బాగుంటుంది కదా, ఎపిఎండిసి సంస్థ ఖజాన నుండి అద్దెను ఎందుకు కట్టాలి, భవనాలు ఉన్నప్పుడు అని గ్రామంలో ప్రజలు చర్చించుకొంటున్నారు. ముఖ్యమంత్రి చేతులు మీదుగా ప్రారంభం కోసమని కొంతమంది, లేదు అని కొంతమంది వద్ద నుంచి పలు విమర్శలు గ్రామంలో వినిపిస్తున్నాయి. జన్మభూమిమా ఊరు పర్యటనలో ఉన్న ఎపిఎండిసి సంస్థ ఎండి అండ్ వైస్ ఛైర్మన్ చేతులు మీదుగా ప్రారంభించాలని ప్రజలు కోరుకొంటున్నారు.

మాంసం దుకాణాలను తనిఖీ చేసిన ఛైర్మన్

రైల్వేకోడూరు రూరల్, జనవరి 4 (మనం న్యూస్):గురువారం పట్టణంలోని మాంసం దుకాణాలను రాష్ట్ర మాంస ఉత్పత్తుల అభివృద్ధి శాఖ ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాంసం దుకాణాల యజమానులు పరిశుభ్రత పాటించాలని,ఎక్కడపడితే అక్కడ దుకాణాలను ఏర్పాటు చేయరాదని అన్నారు. గ్రామ పంచాయతీ అనుమతితో ఈ విక్రయాలను చేపట్టాలని ఆయన అన్నారు. పంచాయతీ ఇఒ శివశంకర్ రాజుతో కలిసి మాంసం దుకాణాలను ఆయన పరిశీలించారు. పరిశుభ్రత పాటించని కొన్ని దుకాణాలకు ఆయన జరిమాన విధించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా పెద్దూరులో వైయస్ జగన్ ప్రసంగం

- వైయస్ఆర్ సీపీ విజయయాత్ర కుప్పం నుంచే ప్రారంభం కావాలి.....
- కుప్పంలో చంద్రబాబును ఓడిస్తే బీసీలకు న్యాయం: వైయస్ జగన్
- బీసీలకు ఏం చేశారని చంద్రబాబును నిలదీయండి: వైయస్ జగన్
- కుప్పంలో చంద్రమౌళిని గెలిపిస్తే కేబినెట్ లోకి తీసుకుంటా: వైయస్ జగన్
- బస్సుయాత్రలో కుప్పం వచ్చి ప్రతి మండలం పర్యటిస్తానని ప్రకటించిన వైయస్ జగన్

పుంగనూరు, జనవరి 04, మనం న్యూస్ః ఒక రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కుప్పంలో మీకు తోడుగా వచ్చేందుకు, నిలబడేందుకు చంద్రమౌళి అన్న వచ్చారని జగన్ తెలిపారు. కుప్పం నియోజకవర్గాన్ని ఏ రోజు చంద్రమౌళి వదిలి పెట్టలేదని ఇప్పటికీ కుప్పం ప్రజలకు ఎల్లవేళలా వైయస్ఆర్సీపీ తోడుగా ఉందన్నారు. ఇవాళ రాష్ట్రంలో అన్యాయమైన చంద్రబాబు పాలన మీరు చూశారని ప్రతి కార్యకర్త ఓ అర్జునుడులా.. సవ్యసాచి కావాలని జగన్ పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త తన ఊరిలో ఒకరికి పదిమందికి చంద్రబాబు హయాంలో మోసాలు గురించి చెప్పాలి. చంద్రబాబు అన్యాయపు పాలన, రాక్షసపు పాలన గురించి ప్రజలకు వివరించి చెప్పాలని జగన్ సూచించారు. చిత్తూరు జిల్లాలో అత్యధికమైన బీసీలు ఎక్కడ ఉన్నారంటే.. అది కుప్పంలోనే ఉన్నారు. అత్యధిక బీసీలు ఉన్న కుప్పంలో చంద్రబాబు బీసీల్ని మోసం చేస్తున్నారని జగన్ తెలిపారు. చంద్రగిరిలో బీసీలు తక్కువ ఉన్నారని బీసీలు అమయాకులు అని, మోసం చేయటం సులభమని కుప్పాన్ని చంద్రబాబు ఎంచుకున్నారని శ్రీ జగన్ వివరించారు. బీసీ కులానికి ప్రాతినిధ్యం వహిస్తున్న చంద్రమౌళి అన్నను వైయస్ఆర్సీపీ మీ ముందుకు తెచ్చింది. బీసీల మీద ప్రేమ ఉందంటూ.. చంద్రబాబు వస్తే.. బీసీలకు ఏం చేశారని గట్టిగా అడగండని జగన్ తెలిపారు. బీసీలకు నాలుగు ఇస్త్రీ పెట్టెలు, నాలుగు కత్తెరలు ఇస్తే సరిపోతుందా అని చం నిలదీయమని జగన్ ప్రజలకు సూచించారు. దివంగత నేత వైయస్ఆర్ హయాంలో మా పిల్లల్ని ఎంత ఖర్చైనా ఇంజనీర్లను, డాక్టర్లు చదవించారని మరి నువ్వు (చంద్రబాబు) ఏం చేశావో చెప్పమని నిలదీయమన్నారు. ఈ రోజున ఇంజనీర్లు చదవాలంటే లక్షపైనే అవుతోందన్నారు. చంద్రబాబు ముష్టివేసినట్లు 30–35 వేలు వేస్తున్నారన్నారు. దేవుడి దయవల్ల, మీ అందరి ఆశీర్వాదం వల్ల మన ప్రభుత్వం వస్తే.. నవరత్నాల ద్వారా పేదవాడు, బీసీలు గొప్పగా లాభపడతారన్నారు. నవరత్నాల వల్ల ప్రతి రైతన్న ముఖంలో నవ్వు కనిపిస్తుందన్నారు. వైయస్ఆర్ కలలు కన్న సువర్ణయుగం వస్తుందన్నారు. దీనికోసం ప్రతి కార్యకర్త సవ్యసాచి కావాలన్నారు. మన గెలుపు కుప్పం నుంచే ప్రారంభం కావాలన్నారు. ఇక్కడ చాలా మంది వచ్చారు. ప్రతి ఒక్కరినీ పేరుపేరునా కలుసుకునే అవకాశం లేదు. ఎవ్వరూ మరోలా భావించవద్దని జగన్ కోరారు. ప్రతి ఒక్కరూ నాగుండెల్లో ఉన్నారన్నారు. మీ అందరూ చంద్రమౌళిని గెలిపిస్తే చంద్రబాబు చేసిన దాని కంటే ఎక్కువ చేస్తానని జగన్ తెలిపారు. చంద్రమౌళి అన్నను కేబినెట్ లోకి తీసుకొని అంతకంటే ఎక్కువ చేస్తానని జగన్ స్పష్టం చేశారు. తన పాదయాత్ర కుప్పంవరకు రాకపోవచ్చని.. బస్సుయాత్ర ప్రారంభం అవుతుందని.. అందులో ఏఏ నియోజకవర్గాలు కవర్ చేయలేకపోయానో వాటిని తను సందర్శిస్తానని జగన్ స్పష్టం చేశారు.

మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి

- రక్తనిధి కేంద్ర సేవలు అభినందనీయం
- ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్ళతా
- రాష్ట్ర పరిశ్రమలశాఖామంత్రి ఎన్.అమర్నాధరెడ్డి



మదనపల్లెక్రైమ్, జవనరి4, మనం న్యూస్ : మదనపల్లె ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి నూతనకాల్వ అమర్నాధరెడ్డి గురువారం ఉదయం తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. మదనపల్లె పట్టణ పర్యటనలో భాగంగా ఏరియా ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని ఆసుపత్రి సూపరింటిండెంట్ రామ్మూర్తినాయక్‌ను ఆదేశించారు. అలాగే ఆసుపత్రి అభివృద్ది కమిటీ ఛైర్మన్ పోతుల విజయ్‌కుమార్‌ను అడిగి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, అవసరాలను తెలుసుకొని సమస్యలు ఉంటే మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రోగులకు అందుతున్న వైద్యసేవలపై నేరుగా అన్ని వార్డులలోనూ పర్యటించి వారితోనే అడిగి వివరాలు తెలుసుకున్నారు. తంబళ్ళపల్లి, మదనపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలకు వైద్య ప్రధాయినిగా సేవలు అందిస్తున్న వైద్యశాలలో రోగుల నమ్మకాలను వైద్యులు నిలబెట్టి ప్రాణాలను కాపాడాలన్నారు. అలాగే ఆసుపత్రి నందుగల రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం సేవలు ఆదర్శంగా ఉన్నాయని రాష్ట్రస్థాయిలోనే మదనపల్లె రక్తనిధి కేంద్రం ప్రథమస్థానంలో నిలవడం అభినందనీయమని డాక్టర్ నారాయణయ్య సేవలను ప్రశంసించారు. ఇదే విధంగా రోగులందరికీ అందుబాటులో అన్ని గ్రూపుల రక్తాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు నాని, సబ్‌కలెక్టర్ వెట్రీసెల్వి, మున్సిపల్ ఛైర్మన్ కొడవలి శివప్రసాద్, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు దొమ్మలపాటి రమేష్, నరేష్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీలకు టీడీపీ ప్రాధాన్యత ఇస్తుంది

– మంత్రి పొంగూరు నారాయణ





నెల్లూరు (కార్పొరేషన్), మనం న్యూస్, జనవరి 04ఃముస్లింల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ పాటు పడుతోందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముస్లింలలో పేదలను గుర్తించి ఆ కుటుంబాల్లో పిల్లల చదువు కోసం నెల్లూరులో ఒక ఉన్నత పాఠశాలను ప్రారంభించనున్నామని తెలిపారు. మసీదుల్లో ఇమామ్‌లు, మౌజన్‌లకు తమ ప్రభుత్వం వేతనాలు ఇస్తున్నట్లు తెలిపారు. టీడీపీ ముస్లిం మైనారిటీలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. నెల్లూరులో ముస్లింల కుటుంబాలకు అనేక మేలు చేయాలని ఆలోచిస్తున్నామని, త్వరలో కార్యాచరణకు సిద్ధం చేస్తామన్నారు. షాదీ ఖానాకు అదనపు నిధులు మంజూరు చేసి రంజాన్ నాటికి భవనాన్ని పూర్తి చేయాలని చూస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే నెల్లూరు జిల్లాలోని అన్ని పట్టణాలకు 74 వేలకు పైగా ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్క నెల్లూరు నగరానికే 42 వేల ఇళ్లు మంజూరు చేశామన్నారు. స్వచ్ఛభారత్‌లో మన రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో వుందన్నారు. కేవలం రెండేళ్లలో పట్టణాలన్నీ ఓడిఎఫ్‌గా చేయడం ఒక చరిత్ర అన్నారు. దుల్హన్ పథకం, విదేశీ విద్య, విద్యోన్నతి పథకాలతో యువత జీవితాలలో వెలుగు నింపుతుందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ల అయినా, ఇప్పటికీ పాఠశాలల బెంచీలు లేకపోవడం విచారకరమన్నారు. మార్చి నెల 31 కల్లా అన్ని మున్సిపల్ స్కూళ్లలో మరుగుదొడ్లను పూర్తి చేస్తామన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలి

తిరుపతి టౌన్, జనవరి 04, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 9న అపోలో టైర్స్ పరిశ్రమకు శంఖుస్థాపన రానున్న సందరేంగా ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఎస్.ప్రద్యుమ్న సంభదిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం చినపాండూరు వద్ద అపోలో టైర్స్ పరిశ్రమ శంఖుస్థాపన చేయనున్న ప్రదేశాన్ని, సభ నిర్వహించనున్న ప్రాంతం, హెలిపాడ్ ప్రాంతాలను చిత్తూరు ఎస్.పి.రాజశేఖర్ బాబు, సబ్ కలెక్టర్ నిశాంత్ కుమార్ లతో కలసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కలెక్టర్ వివరిస్తూ అపోలో టైర్స్ తయారీ పరిశ్రమ రూ.1200 కోట్ల తో ఏర్పాటు చేసి దాదాపు 600మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించనున్నారని అన్నారు. ఈనెల9న ముఖ్యమంత్రి ఉదయం 11.45 గంటలకు హెలికాప్టర్ లో రానున్నారని అన్నారు. బ్యారికేడ్స్, వీఐపీ ఎంట్రీ, వీఐపీ రెస్ట్ రూమ్ వంటివి ఏర్పాటు చేయాలని దగ్గరనుండి పర్యవేక్షించాలని ఎస్.ఈ.రంగనాధం ను ఆదేశంచారు. సభావేదికపై డిజిటల్ బ్యాక్డ్రాఫ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యావరణ అనుమతులు పూర్తి స్థాయి నిబంధనల మేరకు ఉన్నాయని కాలుష్యం విషయంలో భయపడాల్సిన పనిలేదని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని అన్నారు.260 ఎకరాల్లో పరిశ్రమ స్థాపన జరగనున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఐఐసీఐ జోనల్ మేనేజర్ ఎల్.రామ్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అనిల్ కుమార్ రెడ్డి, అపోలో టైర్స్ పరిశ్రమ ప్రతినిధులు సీలన్ మోసెస్ , గిరీష్ ఏ.ఎస్, దొర్రై .వి,కె.ఆర్.నటరాజన్, అధికారులు పాల్గొన్నారు.

శ్రీ సిటీ ఆస్పత్రిలో స్థానిక ప్రజల డెంగీ జ్వరాలకు మెరుగైన చికిత్స అందించండి : కలెక్టర్

కలెక్టర్ , ఎస్పీ సమక్షంలో చెన్నై సిమ్స్ – శ్రీ సిటీ మధ్య అవగాహనా ఒప్పందం:

శ్రీ.సిటీ చుట్టుపక్కల ఉన్న వరదయ్య పాలెం, చిన్న పాండూరు, పెద్ద పాండూరు, సత్యవేడు తదితరుల ప్రాంతాల్లో స్థానిక ప్రజలు ఎక్కువగా డెంగీ జ్వరాల బారిన పడి సత్వర, మెరుగైన వైద్య చికిత్సలు అందక విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని అందువల్ల స్థానిక డెంగీ కేసులకు, ఆక్సిడెంట్ కేసులకు శ్రీ సిటీ లో కొత్తగా చెన్నై ఎస్ఆర్ఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ట్రామా కేర్ సెంటర్, ఆస్పత్రి లో మెరుగైన వైద్య పరీక్షలు, సేవలు, చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ పిఎస్ ప్రద్యుమ్న సూచించారు.ఈ నెల 9 న 260 ఎకరాల విస్తీర్ణంలో రూ.1200 ల కోట్ల పెట్టుబడితో 600 ల మందికి ప్రత్యక్ష, మరో 600 ల మందికి పరోక్ష ఉపాధిని కల్పించే దేశంలో అతి పెద్ద అపోలో టైర్ల ఫ్యాక్టరీ శంఖుస్థాపన, భూమి పూజకు వస్తున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించే నిమిత్తం బుధవారం మద్యాహ్నం శ్రీ సిటీ సమీపంలో వరదయ్యపాలెం మండలం చిన్న పాండూరుకు వచ్చిన జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖర్ బాబు లు ఏర్పాట్ల పరిశీలన అనంతరం శ్రీ సిటీ కి వెళ్లి ఎండి రవీంద్ర సన్నారెడ్డి తో వివిధ అంశాలపై చర్చించారు.ఈ సందర్బంగా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖర్ బాబు ల సమక్షంలో చెన్నై సిమ్స్ – శ్రీ సిటీ మధ్య శ్రీ సిటీ లో ట్రామా కేర్ మరియు ఆపరేషన్ థియేటర్ సదుపాయంతో పూర్తిస్థాయి ఆస్పత్రి నిర్వహణకు సిమ్స్ వైస్ ప్రెసిడెంట్ రాజు శివస్వామి, శ్రీ సిటీ ఎండి రవీంద్ర సన్నా రెడ్డి లు అవగాహనా ఒప్పంద లేఖలపై సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకున్నారు.ఈ సందరేంగా ఆస్పత్రి, ట్రామా కేర్ వివరాలను కలెక్టర్ అడుగగా శ్రీ సిటీలో రోజురోజుకూ కంపెనీలు, ఉద్యోగుల సంఖ్య పెరుగుతోందని, ప్రస్తుతం ఉన్న చిన్న మెడికల్ సెంటర్ సరిపోవడం లేదని , మెరుగైన ఆస్పత్రి సేవలు కావాలంటే తిరుపతి లేదా నెల్లూరు లేదా చెన్నై కు వెళ్లాల్సి ఉందని అలాగే తిరుపతి–నాయుడుపేట, తడ–సూళ్లూరు పేట రోడ్లలో యాక్సిడెంట్ లు కూడా ఎక్కువని అందువల్ల శ్రీ సిటీ లో పూర్తి స్థాయి ఆస్పత్రి, ట్రామా కేర్ సెంటర్ నెలకొల్పాలని సంకల్పించగా చెన్నై ఎస్ఆర్ఎం మెడికల్ సైన్సెస్ (సిమ్స్) వారు ముందుకు వచ్చి శ్రీసిటీ తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నామని రవీంద్ర సన్నారెడ్డి కలెక్టర్ కు వివరించారు.శ్రీ సిటీ లో సిమ్స్ ఆద్వర్యంలో పూర్తి స్థాయి ఆస్పత్రి, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు అభినందనీయమని అయితే శ్రీ సిటీ చుట్టుపక్కల గ్రామాలలో ఓపెన్ వెల్స్ వల్ల డెంగీ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందక ప్రాణాలు కోల్పోతున్నారని అటువంటి స్థానిక నిరుపేద ప్రజలకు , యాక్సిడెంట్ కేసులకు శ్రీ సిటీ ఆస్పత్రిలో ట్రామా కేర్ సెంటర్ లో సకాలంలో మెరుగైన వైద్య పరీక్షలు, చికిత్స అందించి ప్రాణాలు కాపాడాలని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న విజ్ఞప్తి చేయగా అందుకు సిమ్స్ వైస్ ప్రెసిడెంట్, శ్రీ సిటీ ఎండి లు అంగీకరించారు. ఈ సమావేశంలో సిమ్స్, శ్రీ సిటీ అధికారులు, పరిశ్రమల శాఖ జిఎం అనిల్ కుమార్ రెడ్డి, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ ఎల్.రామ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధిపథకాల అవగాహన కార్యక్రమాలను అభినందించిన సీఎం



బద్వేలు ,జనవరి04 (మనం న్యూస్):సంచార జాతులు బీసీ, ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకుని పోయినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొలవళి వేణుగోపాల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా ప్రతిపల్లెను, వాడను సందర్శించి బడు, బలహీన వర్గాలకు అవగాహన సదస్సులు నిర్వహించి వారిలో చైతన్యం నింపి వారికి ఆర్థిక చేయూతకు సామాజిక సమీకరణకు బాటలు వేసి నిరంతరం శ్రమిస్తున్న బద్వేలు నియోజకవ్గ తెలుగుదేశం నేత కొలవళి వేణుగోపాల్‌ను స్వయాన ముఖ్యమంత్రి సాదరంగా ఆహ్వానించి అభినందనలు తెలియజేశారని, 3వతేదిన పులివెందులలో జన్మభూమి బహిరంగ సభలో జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు సోమిరెడి చంద్రమోహన్‌రెడ్డి , తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, బద్వేలు శాసనసభ్యులు తిరువీది జయరాములు, పార్టీ అతిరథ మహారథులనడుమ ఈ కార్యక్రమం జరిగిందన్నారు .ముఖ్యమంత్రిగారికి శాలువ, చిత్రపటంతో సత్కరించి ఆయన ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ప్రాణమని, పార్టీ , బడుగు, బలహీనవర్గాల కొరకు దేశంలో లేని అనేక రకాల సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఇలాంటి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రతి పల్లెకు సంక్షేమ అభివృద్ధి పథకాలను బాధ్యతాయుతంగా వ్యవహరించడం వలన పార్టీ అన్ని వర్గాలలోకి చొచ్చుకుపోతుందన్నారు.కార్యకర్త అనే మూల స్తంభంలాంటి మీరంతా ఉంటేనే పార్టీ అతితొందరగా అభివృద్ధి చెందుతుందన్నారు. వేణుగోపాల్ నిర్వహించిన సదస్సుల గురించి సంచారజాతులు , బీసీ,ఎస్సీ,ఎస్టీలను చైతన్యపరిచి వారు గ్రామాలలో ఏవిధంగా టీడీపీ గురించి సంతృప్తిని వ్యక్తం చేసిన విషయాలను తెలియజేశారు.

ముఖ్యమంత్రి కూడా ఈ అవగాహన సద స్సులు ముందుకు తీసుకుపోవాలని, మా సహాయ సహకారాలు ఉంటాయని, కష్టపడేవారికి తగిన గుర్తింపు ఉంటుందని ఆయన తెలియజేశారు.

పెళ్లి బంధం... నమోదుకు దూరం

- ముందస్తు సమాచారంతో పంచాయితీల్లో సులభం
- ధృవీకరణ లేకపోతే నష్టం: చంద్రన్న కానుకలు కష్టం



కడప, జనవరి 4 మనం బ్యూరో న్యూస్ : పెళ్లి అంటే కొత్త వస్తువులు, అలంకరణలు, విందులు, వినోదాలు, కొత్త బంధుత్వాలు, పచ్చటి తోరణాలు, ఆపై మూడు ముళ్ళతో ఒకటవుతున్న యువతీ, యువకుల సంప్రదాయ పద్దతు పాటిస్తున్నారు. ఈ సందర్భంగా చట్ట బద్ధ ప్రక్రియలో కాసింత వెనుకబడ్డారని చెప్పవచ్చు. అవగాహన లోపం అవసరం వచ్చినప్పుడు అనుకోవచ్చనే నిర్లిప్తత వెరశి గ్రామ పంచాయితీల్లో పెళ్లి వివరాల నమోదులో వెనుకబడిపోతున్నారు. దీంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. పెళ్లి వివరాలను పంచాయితీ పరిధిలోనే నమోదు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. పంచాయితీలు పురపాలికల పరిధిలో పెళ్లి వివరాలు నమోదైతే చాలా వరకు బాల్య వివాహనాలను అరికట్టవచ్చు. పంచాయితీల్లో పెళ్లి వివరాలు నమోదు చేసుకోవచ్చన్న అంశం ఇప్పటికీ చాలా మందికి తెలియదు. యంత్రాంగం కూడా వీటిపై అవగాహన కల్పించడం లేదన్న విమర్శలున్నాయి. చంద్రన్న పెళ్లి కానుక నూతన పథకానికి వధూవరుల పెళ్లి ధృవీకరణ పత్రం తప్పనిసరి. దీనికి తోడు జిల్లా నుంచి యువత ఉపాధి నిమిత్తం విదేశాలకు పెద్ద సంఖ్యలో వెళ్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు, సైన్యంలో చేరేవారికి పెళ్లి ధృవీకరణ పత్రం చాలా అవసరం. జిల్లాలో 756 గ్రామ పంచాయితీలున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఏటా సుమారు 5 వేల నుంచి 7 వేల వరకు పెళ్లిల్లు జరుగుతుంటాయని ఓ అంచనా. నమోదు ప్రక్రియలో పంచాయితీలు వెనుకబడ్డాయి. గత 5 ఏళ్ళ వ్యవధిలో జిల్లాలోని 50 మండల్లాల్లోని పంచాయితీ అధికారులు 13 మంది జంటలకు మాత్రమే పెళ్లి ధృవీకరణ పత్రాలు మంజూరు చేయడం గమనార్హం. 12 నమోదు పత్రాలు ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్నాయి. వేంపల్లె మండలంలో 8, ఖాజీపేట మండలంలోనూ, కోడూరు, నందలూరు మండలాల్లో 1 చొప్పున పోరుమామిళ్ళలో 2 పెళ్లిల్లు నమోదై ఉన్నాయి. జిల్లాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల పెళ్లిలకు ప్రభుత్వం చంద్రన్న పెళ్లి కానుక పథకం కింద ఆర్థిక సాయాన్ని అందజేయాలని సంకల్పించింది. మండలాల్లో వెలుగు కార్యాలయాల్లో లబ్ధిపొందాలంటే పెళ్లి నమోదు ధృవీకరణ పత్రం తప్పనిసరి. ఇలాంటి నేపథ్యంలో లబ్ధిదారులు అవగాహన పెంచుకోవాల్సి ఉంది. వివాహాల నిర్బంధ నమోదు చట్టం 2002లో తీసుకువచ్చారు. ద్వితీయ పెళ్లిల్లు నిరోధించడం, మోసాలను నివారించాలన్న లక్ష్యంతో ఈ చట్టాన్ని తీసుకువచ్చారు. పంచాయితీలు, పురపాలక సంఘాల్లో జనన, మరణాలతో పాటు పెళ్లి నమోదు తప్పనిసరి చేశారు. పంచాయితీ కార్యదర్శి, పురపాలికల్లో అధికారి పెళ్లి అధికారిగా వ్యవహరిస్తారు. వరుడికి 21, వధువుకు 18 ఏళ్ళు నిండిన వారు పెళ్లికి అర్హులు. పెళ్లికి ముందే సంబంధిత పంచాయితీ అధికారికి వినతి పత్రం ఇవ్వాలి. దీని ఆధారంగా కార్యదర్శి పెళ్లి అనంతరం వధూవరుల నుంచి సంతకాలు సేకరించి సాక్షులను గుర్తించి పెళ్లి ధృవీకరణ పత్రాన్ని మంజూరు చేస్తారు. జిల్లా ఉన్నతాధికారులు, గ్రామ పంచాయితీ పరిధిలో జనన, మరణ ధృవీకరణ పత్రాలతో పాటు పెళ్లి నమోదుపై పలుమార్లు కార్యదర్శులకు అవగాహన కల్పించడం జరిగింది. అయితే పంచాయితీ భవనాలలో పెళ్లి నమోదు ప్రక్రియపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం లేదు. అలాగే పెళ్లిల్ల నమోదుపై పురోహితులకు వివరించి నమోదు చేసేలా చూడాల్సి ఉంది.

17 నుంచి 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు

కడప కల్చరల్, జనవరి 4 మనం న్యూస్ : ఈ నెల 17 నుంచి 27వ తేదీ వరకు దేవునికడప శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రెత్మవాలు నిర్వహించనున్నట్లు శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి కార్యనిర్వాహక కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బ్రెత్మవాలను వైభవంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా వున్న కడపలోని దేవునికడప శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఉత్సవాలు ఘనంగా జరుగు తాయన్నారు. జనవరి 17న బుధవారం సాయంత్రం అంకురార్పణతో బ్రెత్మవాలు ప్రారంభం కానున్నాయన్నారు. 18న ధ్వజారోహణం, చంద్రప్రభవాహనం, 19న సూర్యప్రభ వాహనం, పెద్దశేషవాహనం 20న చిన్నశేషవాహనం, సింహవాహనం, 21న కల్పవృక్షవాహనం, హనుమంతవాహనం, 22న ముత్యపుపందిరి, గరుడవాహనం, 23న కల్యాణోత్సవం,గజవాహనం, 24న రథోత్సవం,ధూళి ఉత్సవం 25న సర్వభూపాల వాహనం, అశ్వవాహనం, 26న వసంతోత్సవం, చక్రస్నానం, హంసవాహనం, ధ్వజారోహణం, 27న స్నపన తిరుమంజనం, పుష్పయాగం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. బ్రెత్మవాల సందర్భంగా తితిదే హిందు ధర్మ ప్రచార పరిషత్ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు, సంగీత కచేరీలు నిర్వహిస్తారని ప్రజలు బ్రెత్మవాల కార్యక్రమంలోపాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అంధుల ఆరాధ్యదైవం లూయీబ్రెయిలీ



కడప కల్చరల్, జనవరి 4 మనం న్యూస్ :అంధుల ఆరాధ్యదైవం,ఆపద్బాంధవుడు అంధులకు వెలుగు చూపిన మెన్నత వ్యక్తి లూయీబ్రెయిలీ అని ఆంధ్రప్రదేశ్ ఫోటోవీడియో అసోసియేష న్‌రాష్ట్ర అధ్యక్షుడు పద్మప్రియ చంద్రారెడ్డి అన్నారు. అంధుల పాఠశా లలోని లూయీబ్రెయిలీ విగ్రహానికి చంద్రారెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ లూయీబ్రెయిలీ కనుగొన్న లిపి కారణంగా నేడు అంధులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నార న్నారు. అంధులమనే భావన మనసు నుంచి తొలగించి తాము కూడా సామాన్య పౌరులమనే మనస్థైర్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఇప్పటికే అంధులు ప్రతి రంగంలోకూడా రాణిస్తూ తమ సామర్థ్యాన్ని చాటడం గర్వకారణమన్నారు. సామాన్య ప్రజలకు లేని తెలివితేట లు,జ్ఞానం, విజ్ఞానం అంధులకు వుండడం విశేషమన్నారు. సమావేశం లో రాయల్‌రషీద్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ రాయల్‌కరీముల్లా, ప్రధానోపాధ్యాయుడు నాగయ్య, రమణమ్మ, ఈశ్వరమ్మ,ఎన్‌సీసీ విద్యార్థులు, రెహమాన్,రమణ,మని,నాగేంద్ర,కరీంబాబా పాల్గొన్నారు.

తలనీలాల విక్రయం ద్వారా టీటీడీ ఆదాయం రూ.6.39కోట్లు

కడప కల్చరల్, జనవరి 4 మనం న్యూస్ : కలియుగ ప్రత్యక్షదైవమైన తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన తలనీలాల ఈ వేలంలో టీటీడీ రూ.6.39కోట్లు ఆదాయం గడించింది. గురువారం నాడు తలనీలాల ఈవేలం జరుగుతున్న విషయం విదితమే.టిటిడీ జేఈవో కేఎ శ్రీనివాసరాజు పర్యవేక్షణలో తలనీలాల ఈ వేలం జరిగింది. మొదటి, రెండో, మూడు, నాలుగు, ఐదు తలనీలాల రకాల ఈవేలం నిర్వహించారు.ఈ నెల వేలంలో మొత్తం లక్ష97వేల200 కిలోల తలనీలాలు అమ్ముడుపోయాయి. తలనీలాల మొదటిరకం, రెండోరకం, మూడోరకం, నాలుగోరకం, ఐదోరకం, తెల్లవెంట్రుకల రకాలను టీటీడీ ఈ వేలంలో పెట్టింది. మొదటి రకం కిలో 22,494లుగా ఈ వేలంలో 10కిలోలు వుంచగా 600 కిలోలు అమ్ముడుపోయాయి. తద్వారా 1.53కోట్లు ఆదాయం వచ్చింది.అదేవిధంగా రెండోరకం తలనీలాలకు 4.13కోట్లు ఆదాయం, మూడోరకం 14.17లక్షల ఆదాయం, నాలుగోరకం తలనీలాలకు రూ.2.39లక్షల ఆదాయం, ఐదోరకం తలనీలాలకు రూ.46.32లక్షల ఆదాయం సమకూరింది.తెల్లవెంట్రుకలకు సంబంధించి 6900 కిలోలు అమ్మకానికి వుంచగా 500 కిలోలు అమ్ముడు పోయాయి. 27.31 లక్షలు ఆదాయం లభించింది. మొత్తంగా తలనీలాల విక్రయం ధర టీటీడీకి రూ.6.39కోట్లు ఆదాయం లభించింది.

రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతోంది


ఎమ్మెల్యే అంజాద్‌బాష





కడప సిటీ, జనవరి 4 మనం న్యూస్ : రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతోందని కడప ఎమ్మెల్యే అంజాద్‌బాష తీవ్రంగా ధ్వజమెత్తారు. గురువారం ఉదయం స్థానిక 1వ సర్కిల్ వద్ద గాంధీ విగ్రహం వద్ద నోటికి నల్లబ్యాడ్జిలు ధరించి వైకాపా నాయకులు నిరసనవ్యక్తం చేశారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమం ముగిసిన అనంతరం వైకాపా నాయకులు మాట్లాడుతూ బుధవారం పులివెందులలో జరిగిన జన్మభూమిలో భాగంగా కడప ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతుండగా ఆయన మైకును కట్ చేసి తన వాణిని వినిపించకుండా చేయడం ప్రజాహక్కుల ఉల్లంఘన అని వారు ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికీ తమ భావాలను వ్యక్తీకరించే అవకాశం వుందన్నారు. అదీకాకుండా ఒక పార్లమెంట్ సభ్యునిగా,ప్రజాప్రతినిధిగా ఎంపీ అవినాష్‌రెడ్డి తన భావాలను వ్యక్తీకరించే సమయంలో తన వాణిని ప్రజలకు వినిపించకుండా మైకును కట్ చేయడం, మైకు లాక్కోవడం వంటి సంఘటనలు ప్రజాస్వామ్యానికి తీవ్ర మచ్చ అన్నారు. ప్రజలకు భారతదేశంలో భావ స్వేచ్ఛ అవకాశం వుందన్నారు. అందులోను ఓ ప్రజాప్రతినిధి మాట్లాడుతున్న సమయంలో ఇలాంటి చేష్టలు అధికార టీడీపీ ముఖ్యంగా స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేయడం మరీ దుర్మార్గమని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి వ్యక్తులకు చోటు వుండదన్నారు. సమస్యలను కూడా వినాల్సిన అవసరం వుందన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ముఖ్యమంత్రి వివరించినప్పుడు ఎంపీ అవినాష్‌రెడ్డి శ్రద్ధగా విన్నారన్నారు.అదే అవినాష్‌రెడ్డి సమస్యలను విన్నవించేందుకు ప్రజాప్రతినిధిగా ప్రోటోకాల్ ప్రకారం తనకు వచ్చినఅవకాశాన్ని వినియోగించుకునేందుకు వీలుగా మాట్లాడేందుకు మైకు తీసుకోగా అవినాష్‌రెడ్డి మాటలు ప్రజలకు వినబడకుండా మైకు ఆఫ్ చేయడం, మైకును లాక్కోవడం వంటి చేష్టలు ప్రభుత్వానికి తగదన్నారు. ఇలాంటి చర్యలు దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తూనే వున్నారన్నారు. ముఖ్యమంత్రి రెండున్నర గంటల పాటు మాట్లాడినా జిల్లాకు ఒరిగిందేమీ లేదన్నారు. ప్రజలు విసిగివేసారిపోయి లేచిపోతున్నా వారిని వారించి కూర్చోబెట్టడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు.మొత్తం మీద ఎంపీ అవినాష్‌రెడ్డి పట్ల ముఖ్యమంత్రి ప్రవర్తించిన తీరు ఏమాత్రం సమంజసం కాదని ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వైకాపా నాయకులు పేర్కొన్నారు. నిరసన తెలిపిన వారిలో కడప ఎమ్మెల్యే అంజాద్‌బాషతోపాటు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాద్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు,వైకాపా నాయకులు నిత్యానందరెడ్డి,బోలాపద్మావతి, కార్పొరేటర్లు, పెద్దఎత్తున వైకాపా నాయకులు పాల్గొన్నారు. త





హంగు ఆర్భాటాలకే పరిమితమైన జన్మభూమి



కడప రూరల్, జనవరి 4 మనం న్యూస్ : జిల్లాలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాలు హంగు, ఆర్భాటాలకే పరిమితమైందని ఆర్‌సీపీ నగర కార్యదర్శి ఆరోపించారు. గురువారం ఆర్‌సీపీ నగర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు అన్ని జన్మభూమిలలో ఇంటి నివాసాలకు అర్జీలు పెట్టుకోవడం తప్పితే వాటికి బదులిచ్చే విషయం ఈ ప్రభుత్వం మరచిపోయిందని విమర్శించారు. ఇంటికోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ప్రజలకు ఈ సారి కూడా మొండిచేయి ఎదురైందన్నారు. స్థలాలే గుర్తించలేదన్నారు. ప్రకటనలు మాత్రం ఆకాశాన్నంటుతున్నాయన్నారు. ఇది ప్రజలను మోసం చేయడమన్నారు. స్మశానవాటికల ఏర్పాటును విస్మరించారన్నారు. జన్మభూమి కార్యక్రమం టీడీపీ కార్యక్రమంగా కొనసాగుతూ ప్రజాధనాన్ని ఖర్చుచేస్తున్నారని ఏ సమస్య పరిష్కారం కావడం లేదని ధ్వజమెత్తారు. సమస్యలు పరిష్కరించడంలో జన్మభూమి కమిటీ అధికారులు విఫలమయ్యారని గుర్తుచేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా జన్మభూమిని నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శివర్గ సభ్యుడు తులసీరామ్, నరసింహ, విజయ పాల్గొన్నారు.

లైంగిక దాడి జరిగినా స్పందించని అధికారులు



కడప రూరల్, జనవరి 4 మనం న్యూస్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడినవారిపై చర్య తీసుకోకుండా వారిని 30రోజుల నుంచి కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారని దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం రాయలసీమ విద్యార్థి యువజన సంఘం ప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం డీహెచ్‌పీఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా,రాష్ట్ర కార్యదర్శులు రాజు, సుబ్బరాయుడులు మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న మహిమ అనే విద్యార్థినిపై డిసెంబర్ 5న అదే కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న రామక్రిష్ణారెడ్డి, లైబ్రేరియన్ క్రిష్ణవేణి, ఆర్‌ఐవో రవి లైంగిక వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. దీనిపై దళితసంఘాలు డీహెచ్‌పీఎస్, ఆర్‌ఎస్‌వైఎఫ్ ఆందళన చేశాయన్నారు. అయితే పై ముగ్గురిపై కేసు పెట్టి రామక్రిష్ణారెడ్డిని అరెస్టు చేసి ఆర్‌ఐవో రవి, క్రిష్ణవేణిలను అరెస్టు చేయలేదన్నారు. ఇదంతా జరిగి నెలరోజులవుతున్నా నిందితులు కళ్లముందు తిరుగుతున్నా వారిపై చర్య తీసుకోకపోగా వారిని కాపాడేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ ఈ విషయంగా స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కూడా స్పందించి నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆర్‌ఎస్‌ఎఫ్ వైఎఫ్ అధ్యక్షుడు శంకర్,జిల్లా అధ్యక్షుడు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా సాగిన తిరుచానూరు జన్మభూమి కార్యక్రమం

ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి ఒక చక్కటి వేదిక: నరశింహయాదవ్

ప్రజా సమస్యలను ప్రశ్నించిన ప్రజా ప్రతినిధులపై తెలుగు తమ్ముల్ల హల్ చల్

తిరుచానూరు ,జనవరి 4 ,మనం న్యూస్: తిరుచానూరులో గురువారం ఉదయం జన్మభూమి- మాఊరు కార్యక్రమం పంచాయతీ ఆఫీసునందు నిర్వహించారు.

ఇందులో భాగంగా తుడా చైర్మన్ నరశింహయాదవ్ అధ్యక్షతన రూరల్ యమ్.పి.డి.రవిప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందరేంగా తుడాచైర్మన్ నరశింహయాదవ్ మాట్లాడుతూ..గ్రామ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఈ జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని వేదికగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేసన్నామని,సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి నిరంతరం క షి చేస్తామని తెలిపారు.పేదరిక నిర్మూలన,ఆరోగ్యం,వ్యవసాయ రంగాలలో ఎక్కడా రాజీ లేకుండా ప్రభుత్వం అండగా వుంటుందని అన్నారు. తిరుచానూరులో కొత్తగా వచ్ఇయమ్.పి.డి.ఓ రవి కుమార్ నాయుడు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలీ కానారేన్స్ లో మాట్లాడుతూ ప్రజలు ఆశలకు అనుగునంగా వారి సమస్యలు పరిష్కారానికి సత్వరమే చొరవచూపించి సానుకూలంగా పనిచేయాలని మాకు సూచించినట్లు తెలిపారు. అదేవిదంగా అర్హులందరికి సత్వరమే చర్యలు తీసుకోవాలి అన్నారు.గ్రామ పవలను ఉద్దేశిస్తూ తమ తమ సమస్యలను అర్జీల రూపంలో తమకు అందివాలని ప్రజలను కోరారు.అనంతరం క్రితం జన్మభూమి కార్యక్రమంలో రేషన్ కార్డు కొరకు వినతి చేసుకున్న వారిలో 153 మంది అర్హులకు రేషన్ కార్డులు కేటాయించినట్లు తెలిపారు.

కార్యక్రమం అనంతరం వి.ఆర్.ఓ మల్లికార్జున్ సమాచారం మేరకు ...

రేషన్ కార్డు కొరకు	:217
ఇంటి స్థలం కొరకు	:289
ఫించను కొరకు	:177
రోడ్డు నిర్మానం కొరకు	:1
ఇంటికొరకు	:2
మరుగుదొడ్లకోసం	:18

మొత్తం 704 వివిద రకాల వినతి పత్రాలు జన్మభూమ కార్యక్రమం ద్వారా అందించారని తెలియజేసారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్ రెడ్డి ,యమ్.పి.టి.సి జమున,యమ్.పి.టి.సి.అరుణాచలం, జన్మభూమి కమిటీ సభ్యులు భారతమ్మ,టి.జే.మురళి,రాజేంద్ర,పంచాయతీ కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, వి.ఆర్.ఓ మల్లికార్జున్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఆత్మ హత్య శరణ్యం - డాక్టర్ రాజశేఖర్

తిరుపతి కల్చరల్, జనవరి 04, మనం న్యూస్ః సకాలంలో మా సమస్యలు పరిష్కరించకపోతే ఆత్మహత్యలు శరణ్యమని డాక్టర్ ఆఫ్ ఫార్మసీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పి. రాజశేఖర్ స్పష్టం చేశారు. గురువారం ఉదయం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2008 సంవత్సరంలో మనదేశంలో డాక్టర్ ఆఫ్ ఫార్మసీ కోర్సులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయి. దేశం మొత్తం మీద 25 కాలేజీలో ఫార్మా డి ప్రవేశించారు. 2014లో దాదాపు 300 మంది పట్టా తీసుకుని బయటకు వచ్చారు. విదేశాలలో లాగానే మన దేశంలో కూడా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కోర్సును ప్రవేశపెట్టాయి. ఇది ఆరు సంవత్సరాల కోర్సు. ఇప్పటికి చాలా మంది ఒక్కొక్కరు రూ. 25లక్షల చొప్పున ఖర్చు చేయడం జరిగింది. మాకు పట్టాలు వచ్చినా, ఇప్పటికీ ప్రభుత్వ పరంగా ఒక్క ఉద్యోగం లేదు. నిరుద్యోగులుగా మిగిలాం. ప్రజలు మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నారు. దేశంలో 230 కాలేజీలు, ఆంధ్రాలో 70 కాలేజీలు పనిచేస్తున్నాయి. ఫార్మాడి కోర్సులు ప్రతి సంవత్సరం కళాశాలలు పెరగడం వలన నిరుద్యోగుల సంఖ్య కూడా వందల నుండి వేలకు పెరిగిపోతున్నది. ఫస్ట్ బ్యాచ్‌కి ఇప్పటివరకు ఒక ఉద్యోగం కూడా రాలేదు. నిరుద్యోగులై అల్లాడిపోతున్నాం. మా తల్లి దండ్రులు తమ ఆస్తులు అమ్ముకుని, కొందరు రెక్కల కష్టంతో మమ్మల్ని చదివించారు. చివరకు మాకు కన్నీరు మిగులుతున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి చాలా సార్లు తెచ్చాం. ఫలితం లేదు. గత 9 రోజులుగా తిరుపతి మునిసిపల్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేస్తున్నాం. అందులో సుమారు 200 మంది ఆడపిల్లలున్నారు. కాబట్టి మా ఉద్యమాన్ని త్వరలో ఉధృతం చేస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా ఆమరణ దీక్షలు చేస్తామని స్పష్టం చేశారు. ఒక విద్యార్థి తండ్రి బాలాజీ మాట్లాడుతూ ఇప్పటికి మా పిల్లవాడికి 40 లక్షలు ఖర్చు అయ్యింది. విదేశాల్లో మంచి అవకాశాలున్నాయి. మన దేశంలో గుర్తింపు కూడా లేదు. కష్టపడి చదివినా ఉద్యోగాలు లేవు. సమ్మెలో పాల్గొన్న విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యం బెదిరిస్తున్నది. వాళ్ళను బెదిరించవద్దు. మా పిల్లలు మాకు కాకుండా పోయే ప్రమాదం ఉంది. కష్టపడి చదివినా ఉద్యోగాలు లేవు.వీళ్ళ ధర్మ పోరాటానికి సమాజంలోని కార్మిక సంఘాలు మద్దతు తెలియచేయాలి. లోపాయ కారిగా ఏ విధమైనా పొరపాట్లు చేయకండి. తల్లితండ్రుల తరపున ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము. ప్రజా ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్ ఈ విషయంలో చర్య తీసుకోవాలి పాలక పక్షం ప్రతి పక్షం స్పందించాలని బాలాజీ తెలియచేశారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ హేమంత్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవిద్యానికేతన్‌లో అంతర్జాతీయ సదస్సు

తిరుపతి, జనవరి 4, మనం న్యూస్ : భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని శాసాంకేతిక విభాగం (డిఎస్‌టి) ఆర్థిక ప్రోత్సాహంతో శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కాగ్నిటివ్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సదస్సును ప్రారంభించారు. గురు, శుక్ర రెండు రోజులు ఈ సదస్సు జరుగనుంది. శ్రీవిద్యానికేతన్ ఛైర్మన్ డాక్టర్ ఎం.మోహన్‌బాబు, సిఇఓ విష్ణు, విద్యాసంస్థల ప్రత్యేకాధికారి ఆచార్య టి.గోపాలరావు ఈ సదస్సును శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళేజిలో నిర్వహిస్తున్నందుకు కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపక సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ డి.వి.ఎస్.భగవానులు, ప్రిన్సిపల్ డాక్టర్ పి.సి.క్రిష్ణమాచారి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సుదర్శనకుమార్ పాల్గొన్నారు.

దళితుల ఐక్యతను ఓర్వలేకే

మనువాదులు దాడులు

దళితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

మదనపల్లెక్రైమ్, జనవరి4, మనం న్యూస్ : కోరేగావ్‌లో దళితులు ఐక్యంగా ఉన్న కారణంగా కొంతమంది మతోన్మాద శక్తులు దళితుల ఐక్యతను ఓర్వలేకనే దాడులు చేయడం శోచనీయమని మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యమలా సుదర్శనం తెలిపారు. దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా గురువారం మదనపల్లె పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుంచి మాలమహానాడు నాయకులు, కార్యకర్తలతో పెద్ద ఎత్తున ర్యాలీగా బెంగుళూర్ బస్టాండ్, టౌన్‌బ్యాంక్ సర్కిల్ మీదుగా సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి యమలా సుదర్శనం మాట్లాడుతూ మహర్ విజయోత్సవాలలో మనువాద సంస్థలు, దళితుల ఐక్యతను ఓర్వలేక దాడులు జరిపి ఆస్తి, ప్రాణ నష్టాన్ని కలుగచేసిన సంఘటనలపై నిరసనలు తెలుపుతూ బాధితులకు నిందితులు బాధ్యత వహించి నష్టపరిహారం భరించేందుకు చర్యలకుగానూ దేశ వ్యాప్తంగా నేడు కుల వివక్షలతో అనేకమందిని హత్య చేయడం, మహిళల పట్ల కిరాతకంగా వ్యవహరించడం, సాంఘీక బహిష్కరణలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని ఆరోపించారు. బీజేపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యం దళితులనే టార్గెట్ చేసుకొని మతోన్మాదవాదులు మత కలహాలతో దాడులకు పాల్పడటం శోచనీయమన్నారు. దళితులపై దాడులు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికలప్పుడే దళితులు గుర్తుకు వస్తారే తప్ప అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిని మరిచి దళితుల సమస్యలను పట్టించుకునే నాయకుడే లేదన్నారు. వీటన్నింటిపైన పాలకులు ఉదాసీనంగా వ్యవహరించడం విచారకరమని ఇకనైనా చట్టాన్ని ఉపయోగించి దళితుల మానప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా దళితులపై జరుపుతున్న దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలతో ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీరభద్ర, జిల్లా కార్యదర్శి చంద్రయ్య, అశోక్, భాస్కర్, క్రిష్ణమూర్తి, పతి, చంద్ర, డివిజన్ కన్వీనర్ మల్లెల మోహన్, రాష్ట్ర కార్యదర్శి రామచంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్‌బ్రెయిలీ 209వ జయంతి

మదనపల్లెక్రైమ్, జనవరి4, మనం న్యూస్ : ఘనంగా లూయిస్‌బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను స్థానిక రాజీవ్ నగర్ నందు వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.మౌలాలి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 1809 సంవత్సరం జనవరి 4న లూయిస్‌బ్రెయిలీ జన్మించి అతి చిన్నవయస్సులోనే తన చూపును కోల్పోయిందని అయితే అంధత్వాన్ని జయించి ఆత్మవిశ్వాసంతో అంధులు రాణించే విధంగా బ్రెయిలీ లిపిని కనుగొన్న మహనీయడని కొనియాడారు.ఈ లిపి ద్వారా ఎంతోమంది అంధులు వారి స్వశక్తితో సమాజంలో ఎవ్వరికీ తాము తక్కువ కాదని నిరూపించుకోగలుగుతున్నారని తెలిపారు. మౌలాలి మాట్లాడుతూ అంధత్వం శరీరానికే కానీ, మేధస్సుకు కాదని బ్రెయిలీ నిరూపించారని తెలిపారు. కొత్తగా ప్రభుత్వం విడుదల చేసిన 2వేలు, 500, 50నోట్లను గుర్తించడానికి సంజ్ఞలతో తెలుసుకునే వెసులుబాటు కల్పించడంపై కృతజ్ఞతలు తెలిపారు.

జడ్పీ చైర్మన్‌ను అగౌరవపరచడం బాధాకరం



కడప రూరల్, జనవరి 4 మనం న్యూస్ :ప్రజాపోరుడైన వైకాపా జడ్పీచైర్మన్ గూడూరు రవి దళితుడనే కారణంగా పులివెందులలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో అగౌరవ పరచడం బాధాకరమని వైసీపీ నాయకులు వైఎస్ జగన్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆవేదనవ్యక్తం చేశారు.గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం కేబినెట్ ర్యాంకు గల జడ్పీ చైర్మన్‌ను ప్రోటోకాల్ ప్రకారం ప్రాధాన్యం ఇవ్వకుండా దళిత నాయకుడనే కారణంగా ప్రతిసారి ఆయన్ను అగౌరవపరుస్తున్నారన్నారు. జడ్పీచైర్మన్ గూడూరు రవిని చిన్నచూపు చూస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఆయనతో పాటు తాము కూడా ఆందోళనలో పాల్గొంటామన్నారు. వైసీపీ నాయకులు క్రిష్ణారెడ్డి, హరినాధరెడ్డి పాల్గొన్నారు.

కడప నగరంలో జోరుగా జన్మభూమి కార్యక్రమాలు



కడప సిటీ, జనవరి 4 మనం న్యూస్ : కడప నగరంలో జోరుగా జన్మభూమి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ముందుగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం కడప నగరపాలక సంస్థలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. జన్మభూమి కడప జిల్లా ఇన్‌చార్జిగా నియమితులైన డాక్టర్ నొమాన్ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి అర్హులుగా నమోదైన లబ్దిదారులకు పెన్షన్లు, రేషన్‌కార్డులను అందించారు. గురువారం నగరంలోని పలు డివిజన్లలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాలలో నొమాన్‌తో పాటు మైనార్టీ సెల్ చైర్మన్ అమీర్‌బాబు, నాసిర్, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ అన్వర్‌హుసేన్, కార్పొరేటర్ పవర్‌అల్తాఫ్, రాయల్ కరీముల్లా పాల్గొన్నారు.

కోమటివానిచెరువు పనులను పరిశీలించిన మంత్రి

మదనపల్లెక్రైమ్, జనవరి4, మనం న్యూస్ : మదనపల్లె పట్టణంలో వాహనాల రద్దీ అధికంగా ఉండటంతో పట్టణంలో ఉన్న రోడ్లు ఇరుగ్గా ఉండటంతో వాహనాల రాకపోకలు ఇబ్బందిగా మారి ట్రాఫిక్ సమస్య ఏర్పడటంతో ప్రత్యామ్నాయంగా కోమటివానిచెరువు కట్టను అభివృద్ది చేసి రాకపోకలకు వీలుగా ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు చొరవతో కట్ట పనులు డీఐజి ప్రభాకర్‌రావు, చిత్తూరు జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబుల ఆదేశాలతో పనులు కొనసాగుతున్నాయి.గురువారం మదనపల్లెకు చేరుకొన్న మంత్రి చెరువుకట్టను అభివృద్ధి చేసే ఆవశ్యకత పైన ప్రస్తుతం కొనసాగుతున్న పనులపైన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్‌లు నియంత్రించేందుకు ప్రత్యామ్నాయ మార్గంగా జరుగుతున్న పనులను అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. అధికారులు చెరువు కట్టపై రోడ్డు నిర్మాణానికి మరియు అభివృద్ది చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద నపల్లె డిఎస్పీ చిదానందరెడ్డితో పాటు ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ దొరబాబు,జిల్లా పార్టీ అధ్యక్షులు నాని,సబ్‌కలెక్టర్ వెట్రీ సెల్వి, మున్సిపల్ ఛైర్మన్ కొడవలి శివప్రసాద్,మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు దొమ్మలపాటి రమేష్, నరేష్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

నేడే రిటైర్డ్ ఉద్యోగులు నూతన భవనం ప్రారంభం

తిరుపతి కల్చరల్, జనవరి 04, మనం న్యూస్ః ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంటు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తిరుపతి ఆధ్వర్యాన నూతన భవన ప్రారంభోత్సవం కార్యక్రమం శుక్రవారం ఉదయం 10గంటలకు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మంత్రి అమరనాథరెడ్డి పాల్గొంటారు. ఇది స్థానిక బాలాజీ కాలనీలోని ఎల్‌ఐసి భవనం వద్ద నాలుగున్న సెంట్ల స్థలంలో సుమారు 30లక్షల ఖర్చుతో నిర్మించబడిందని సంఘ నాయకులు విజి రాజారావు తెలియచేశారు.

కడప

అన్నదాన కార్యక్రమం



పులివెందుల జనవరి 04 మనం న్యూస్ :పులివెందులలోని శ్రీ లక్ష్మీక్రిష్ణ చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో గురువారం అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్టు వ్యవస్థాపకులు పెండ్యాల క్రిష్ణమూర్తి మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు స్వచ్ఛభారత్‌లో బాగస్వామ్యులని ఎంతో సహనంతో, ఓర్పుతో విధులు నిర్వహిస్తున్నారని వారి గుర్తింపు కోసం 300 మందికి అన్నధాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో రామసుబ్బారెడ్డి, నారాయణ, విశ్వనాథ్‌రెడ్డి, కె.జి.రెడ్డి, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును కప్పేసిన కంపచెట్లు

ఓబులవారిపల్లె, జనవరి 4,మనం న్యూస్:మండలంలోని పలు గ్రామాలలో ప్రమాదకర మలుపులతో వాహనదారులు, ప్రజలు తీ వ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓబులవారిపల్లె నుండి గాదెల వరకు కొత్తపల్లి, అరుంధతివాడ మీదుగా చెన్నరాజుపోడు నుండి అనంతరాజంపేట వద్దకు వెళ్లేదారిలో 20కి పైగా ప్రమాద కార మలుపులు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో అనేక ప్రమాదాలు జరిగి కొందరు ప్రాణాలు కోల్పోయారు. కొందరు గాయపడ్డారు. ఈ ప్రాంతం గుండా వెళ్ళాలన్న రోడ్డుతో ముళ్ళ పొదలతో కప్పి డేంజర్‌గా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు సంభవిస్తున్నాయని,ఇలా మండ లంలోని పలు గ్రామాల్లో రోడ్లన్ని కంపచెట్లతో అల్లకుపోయాయి.కొత్త వ్యక్తులు ఈ మలుపులు తెలియక ప్రమాదాలకు గురవుతున్నారు.రోడ్డు కూడా గుంతలమయమై వీటిపై ఆర్‌అండ్‌బి,పంచాయతీ అధికారు లు,సర్పంచ్‌లు పట్టించుకొన్న పాపానపోలేదు.ఇప్పటికైన అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు వాహనదారులు,ప్రయాణీకులుకోరుచు న్నారు.

దుంపల ఆదిలక్షుమ్మ 2వ వర్ధంతి సందర్భంగా ఆర్థిక సాయం




కడప రూరల్, జనవరి 4 మనం న్యూస్ : దుంపల ఆదిలక్షుమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా జిల్లా సీనియర్ సీపీఐ నేత అబ్దుల్ ఖాదర్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15 వేల నగదును ఆర్థిక సహాయంగా అందించడం అభినందనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి జి.ఈశ్వరయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక చిమిన్ భవన్‌లో పార్టీ సీనియర్ నాయకులు దుంపల ఆదిలక్షుమ్మ 2వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఈశ్వరయ్య మాట్లాడుతూ సీపీఐ ఉద్యమంలో పనిచేసి అమరులైన బాలిరెడ్డి, ఆదిలక్షుమ్మల స్మారకార్థం ప్రతీ ఏటా వారిరువురీ వర్ధంతులు సందర్భంగా వివిధ మాసాలలో వారి కుమారులైన దుంపల రమేష్ రెడ్డి, దుంపల నాగార్జున రెడ్డి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచి శుభపరిణామమన్నారు. ఏళ్ళ తరబడి కమ్యూనిస్టు ప్రజా ఉద్యమంలో పనిచేసి మంచి దశలో వైద్యఖర్చుల నిమిత్తం ఈ సందర్భంగా సీనియర్ కామ్రేడ్ అబ్దుల్ ఖాదర్‌కు ఆర్థిక సహకారం అందించారన్నారు. వివిధ సందర్భాలలో అనేక మందికి సీపీఐ తరపున సహకారం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాము, రమేష్ రెడ్డి, సీపీఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట శివ, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు అంకుశం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలు ప్రజకు ఎంతో ఉపయోగపడతాయి

ఎమ్మెల్యే అంజాద్‌బాష

కడప రిమ్స్, జనవరి 4 మనం న్యూస్ : పలు యువజన సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, ప్రజాసంఘాలు నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలు ప్రజలకు ఎంతోదోహదపడతాయని ఎమ్మెల్యే అంజాద్‌బాష అన్నారు. గురువారం జనవికాస్‌సేవా సమితి కార్యాలయంలో మాఫియా కేర్ సంస్థ ఎముకల సాంద్రత ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎముకల సాంద్రత పరీక్షలు చేస్తే ఎముకల్లో వున్న కాల్షియం ఎంత అనేది తెలుస్తుందన్నారు. దాని ప్రకారంగా వైద్యం పొందవచ్చాన్నారు. ఈ పరీక్షలు ప్రైవేటుగా చేయిస్తే రూ.2వేలు ఖర్చవుతుందన్నారు. ఉచిత వైద్యశిబిరాల్లో పాల్గొని పరీక్షలు చేయించుకుంటే ఉచితంగా వైద్యం చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. అందుకు తగిన మందులు ఉచితంగా పొందవచ్చన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అంజద్‌బాష తన ఎముకల సాంద్రత ఎంత వుందనే విషయంగా పరీక్షలు చేయించుకున్నారు. జనవికాస్‌సేవా సమితి అధ్యక్షుడు తాహిర్, డాక్టర్ అమీర్‌బాషను ఎమ్మెల్యే అభినందించారు. వైసీపీ సిటీ అధ్యక్షుడు షఫీ, జిలాన్ పాల్గొన్నారు.



నేటినుంచి సీపీఐ జనసేవాదళ్ శిక్షణ క్యాంప్



బద్వేలు ,జనవరి04 (మనం న్యూస్): సమాజంలో నానాటికి దిగజారిపోతున్న నైతిక విలువలు పెంపొందించేందుకు సీపీఐ జనసేవాదళ్ ఆధ్వర్యంలో శిక్షణా క్యాంపును నిర్వహిస్తున్నట్లు సేవాదళ్ కన్వీనర్ జి.మద్దిలేటి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోపవరం మండలంలో శుక్రవారం నుంచి ఈ నెల 8వ తేది వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కడపలో మొదటిసారిగా సీపీఐ 26వ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని, ఈ సభల విజయవంతానికి క్రమశిక్షణ కలిగిన జనసేవాదళ్ కార్యకర్తలు కావాలని , ఇందులో భాగంగానే ఈ శిక్షణా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దీనివలన యువత కష్టించేవారిపట్ల గౌరవభావాన్ని కలిగి ఉంటారన్నారు. అంతేగాక తుఫానులు, వరదలు, అగ్నిప్రమాదాలు ,రైలు ప్రమాదాలు , తదితర విసత్కర పరిస్థితులలో ప్రజలకు సహాయపడేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ శిక్షణకు యువత పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఇన్‌చార్జి చంద్రశేఖర్, నాయకులు జకరయ్య, పీసీఎం.రాజు, ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి అనిల్, పెంచలయ్య, శివరాం, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమం జిల్లా ప్రచార కార్యదర్శిగా ఆదినారాయణ



కడప సిటీ, జనవరి 4 మనం న్యూస్ :బీసీ సంక్షేమం జిల్లా ప్రచార కార్యదర్శిగా పట్టుపోగుల ఆదినారాయణను నియమి స్తూ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగమూర్తి నియామకపత్రం అందించారు. రాజీవ్‌పార్కు వద్ద వున్న బీసీ సంక్షేమ కార్యాలయంలో జరిగిన సమావేశంలో లింగమూర్తికి నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పట్టుపోగుల ఆదినారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చేలోరవి, జిల్లా కోశాధికారి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

అంధుల ఆరాధ్యదైవం లూయిా బ్రెయిలీ



కడప ఎడ్యుకేషన్, జనవరి 4 మనం న్యూస్ : అంధుల ఆరాధ్య దైవం లూయిా బ్రెయిలీ అని ఆర్తీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ నాన్సీ అన్నారు. లూయిా బ్రెయిలీ సెంటినరీ సెలబ్రేషన్స్‌ను, వరల్డ్ బ్రెయిలీ డే కార్యక్రమాన్ని స్థానిక విజయఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్తీరె ప్రభుత్వ అంధుల ఉన్నత పాఠశాలలో జరిగింది. గురువారం జరిగిన కార్యక్రమం సందర్బంగా ఆర్తీరెకు చెందిన 70 మంది విద్యార్థులు అంధుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.వారికి స్వీట్లు, పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా అంధ విద్యార్థులు మాట్లాడుతూ లూయిాబ్రెయిలీ లిపి కనుగొనకపోతే అంధుల పరిస్థితి అగమ్యగోచరంగా వుండేదన్నారు. తాము ఎలా బ్రెయిలీని ఉపయోగిస్తున్నామనే విషయాన్ని వివరించారు. లిపి తమ జీవితాలకు ఆదరవుగా నిలిచిందన్నారు. అంధులకు ఆరాధ్యదైవం లూయిాబ్రెయిలీ అని పేర్కొన్నారు. అంధుల పాఠశాల ప్రిన్సిపల్ నాగయ్య, ఆర్తీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ నాన్సీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యువత సమాజ సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలి

- జనవికాస్‌సేవా సమితి సేవలు ప్రశంసనీయం
- రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ నౌమాన్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నౌమాన్, అమీర్‌బాబు

కడప కల్చరల్, జనవరి 4 మనం న్యూస్ : యువత సమాజ సేవ కార్యక్రమాలలో పాల్గొని పేదల అవసరాన్ని తీర్చేందుకు కృషి చేయాలని ఆ దిశలో కడప జనవికాస్ సేవా సమితి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నౌమాన్ అన్నారు.

గురువారం జనవికాస్ సేవా సమితి కార్యాలయంలో ఆ సమితి అధ్యక్షుడు ఎస్ఎండీ తాహిర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. యువత సమాజ సేవలో పాల్గొనడం వల్ల ప్రభుత్వానికి కూడా కొంత వెసులుబాటు కలుగుతుందన్నారు.

జనవికాస్‌సేవా సమితి పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షనీయమన్నారు. రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమీర్‌బాబు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అన్వర్‌హుసేన్, టీడీపీ నాయకులు నాసర్‌అలి, సుబ్బరాయుడు, సుబ్బమ్మ, కవిమిత్ర గౌస్‌ఖాన్, హరీష్ పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌ను చిత్తశుద్ధితో అమలు చేయాలి

● సమైక్యాంధ్ర జెఎసి మాజీ ఛైర్మన్ చేవూరు చెంగయ్య



నాయుడుపేట, మనం న్యూస్, జనవరి 04: నగర పంచాయతీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛభారత్‌ను అధికారులు, పాలక వర్గం స్వచ్ఛతగా అమలు చేయాలని సమైక్యాంధ్ర ఉద్యమ నేత జెఏసి మాజీ ఛైర్మన్ చేవూరు చెంగయ్య కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ నాయుడుపేట పంచాయతీ నుంచి నగర పంచాయతీగా మారినప్పటికీ పారిశుద్ధ్యంలో వెనుకబడే వుందని అన్నారు. ప్రజలు అంటురోగాల బారిన పడకుండా పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాల్సిన అధికారులు వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నారని అన్నారు. హిందూ స్మశాన వాటికల చెత్తాచెదారాలను స్వర్ణముఖి నదిలో వేయడంతో, స్వర్ణముఖి నదికి నీరు వచ్చే సమయంలో నగర పంచాయతీ తాగునీటి బావుల్లోకి చెత్త చేరుతుందని, తద్వారా ఆ కలుషిత నీరు ప్రజలకు సరఫరా చేస్తున్నారని అన్నారు. అలా సరఫరా చేయబడిన నీటిని ప్రజలు తాగడం వలన అంటు రోగాలకు గురవుతున్నారన్నారు. నగర పంచాయతీ అధికారులు హిందూ స్మశాన వాటికల చెత్తాచెదారాలను స్వర్ణముఖి నదిలో వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో మురికి కాలువల నుంచి తీసిన వ్యర్థాలను ఎక్కడికక్కడే వేయడంతో వాటి నుండి దోమలు, పురుగులు ఉత్పత్తి కావడంతో ప్రజలకు అంటురోగాలు మరింత ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. నగర పంచాయతీని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఎన్నో అవకాశాలు వున్నాయన్నారు. అయితే అధికారులు, పాలకవర్గం పట్టణంలోని మేధావుల సలహాలు తీసుకుని నాయుడుపేట నగర పంచాయతీని పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నారు. పట్టణ ప్రజలకు, పిల్లలకు సేద తీరేందుకు పార్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో అధికారులు స్వర్ణముఖి నది నుంచి విన్నమాల చెరువుకు వెళ్లే పంట కాలువ ఇరువైపులా పార్కులాగా తయారు చేసేందుకు నివేదికలు పంపివున్నారని, ఆ నివేదికల ఆధారంగా ఆ కాలువను ప్రస్తుత పాలకవర్గ కాలంలోనే అభివృద్ధి పరచేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాయుడుపేట తమిళనాడు, కర్ణాటక, తిరుపతిలకు వెళ్లేందుకు కేంద్ర బిందువుగా వుందని,అనేక మంది ప్రయాణీకులు నాయుడుపేట గుండానే ప్రయాణం చేస్తున్నారని, నాయడుపేటకు చేరుకునే ముందుగానే చెత్తాచెదారం స్వాగతం పలుకుతున్నాయన్నారు.ఆ చెత్తాచెదారం తొలగించి పచ్చని మొక్కలతో సుందరీకరణ చేయాల్సిన బాధ్యత నగరన పంచాయతీ అధికారులు, పాలక వర్గంపై వుందన్నారు. పారిశ్రా మికంగా నాయుడుపేట పరిసర ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయని, వాటికి అనుగుణంగా నాయుడుపేటను సుందర నందన వనంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పాలక వర్గంపై వుందన్నారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్రప్రదేశ్, స్వచ్ఛ నాయుడుపేట అని ప్రకటనలకే తప్ప, అమలు చేయడంలో పాలక వర్గం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. ఇకనైనా నగర పంచాయతీ పాలక వర్గం, అధికా రులు పట్టణంలో వున్న మేధావుల సూచనల, సలహాలతో పారిశుద్ధ్యం మెరుగుపరచి స్వచ్ఛనా యుడుపేటగా తీర్చిదిద్ది ప్రయాణీకులు మెచ్చే విధంగా సుందరనందన వనంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.

విద్యార్థులకు క్రీడలతోనే మానసిక ఉల్లాసం

● ఎంపీడీఓ శివయ్య



'జన్మభూమి-మావూరు' కార్యక్రమంలో విద్యార్థులకు ఆటపాటలు, మహిళలకు రంగవల్లులు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం తదితర అంశాలలో వారిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వ కార్యక్రమాల్లో వారు పాలుపంచుకోవడంలో ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. 'జన్మభూమి- మావూరు' కార్యక్రమంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రజలకు ప్రభుత్వ పథకాల వివరణ వుంటుందన్నారు. మధ్యాహ్నం నుంచి రంగవల్లులు, ఆట పాటలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

నాయుడుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 04: పాఠశాల ల్లో చదువుకునే విద్యార్థులకు క్రీడలతోనే మానసిక ఉల్లాసం వస్తుందని నాయుడుపేట ఎంపీడీఓ జి. శివయ్య అన్నారు. గురువారం నాయుడుపేట మండలం కాపులూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 'జన్మభూమి-మావూరు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉపా. ధ్యాయులు చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వం 'జన్మభూమి-మావూరు' కార్యక్రమంలో విద్యార్థులకు ఆటపాటలు అంశం చేర్చడం శుభసూచకమన్నారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు చదువుతో ఒత్తిడికి లోనవకుండా క్రీడలలో ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు టేబుల్ స్పూన్, షాట్‌పుట్ తదితర ఆటలలో పోటీలు నిర్వహించి పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు, వ్యవసాయ శాఖాధికారిణి కవిత, ఎపియం కృష్ణ, ఐకెపి సిసి మునెయ్య, పంచాయతీ కార్యదర్శి రఘురామయ్య, గ్రామ రెవెన్యూ అధికారి మునుస్వామి, హెడ్‌కానిస్టేబుల్ సాబ్‌జాన్, జన్మభూమి కమిటీ ఛైర్మన్ అప్పాడి సుబ్బరాయుడు, గ్రా మ రెవెన్యూ సహాయకులు పులి నరేష్, వైద్యసిబ్బంది బల్లి ప్రభాకర్, తేజోవ తిలతోపాటు ఇతర శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రిగ్స్ పోటీల్లో సత్తా చాటిన వింజమూరు విద్యార్థులు



వింజమూరు, మనం న్యూస్, జనవరి 04: 2017-18 ఉదయగిరి జోన్ పరిధిలో నిర్వహించిన 96వ గ్రిగ్స్ మెమోరియల్ టోర్నమెంట్‌లో వింజమూరు జడ్పీ బాలుర హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.విద్యావల్లి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఇంకా మెరుగ్గా క్రీడల్లో రాణించి క్రీడల ద్వారా జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని విద్యార్థులను ఆమె కోరారు. అనంతరం పాఠశాల పిడి ఎన్. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి జోన్ పరిధిలో జరిగిన గ్రిగ్స్ పోటీల్లో మా విద్యార్థినీ విద్యార్థులు 10 విభాగాలలో విజయం సాధించారన్నారు. రెజ్లింగ్‌లో సీనియర్, జూనియర్ బాలురు ప్రథమ బహుమతిని, జూనియర్ బాలుర వాలీబాల్‌లో రెండవ స్థానాన్ని, జూనియర్ బాలికల కబడ్డీలో రెండవ స్థానాన్ని, సీనియర్ బాలికల బాల్‌బాడ్మింటన్‌లో రెండవ స్థానాన్ని, సీనియర్ బాలికల సాఫ్ట్‌బాల్‌లో రెండవ స్థానాన్ని, సీనియర్ బాలికల వాలీబాల్‌లో రెండవ స్థానాన్ని, జూనియర్ బాలికల లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానాన్ని, సీనియర్ బాలికల హైజంప్‌లో రెండవ స్థానాన్ని, సీనియర్ బాలుర ట్రిబుల్ జంప్‌లో మూడవ స్థానాన్ని సాధించారని తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

నెల్లూరు

ఆత్మకూరులో 'జన్మభూమి- మావూరు'

ఆత్మకూరు, మనం న్యూస్, జనవరి 04: ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో 18, 19, 20 వార్డులలో గురువారం 'జన్మభూమి- మావూరు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, అతిథులుగా మున్సిపల్ ఛైర్మన్ రాగి వనమ్మ, వైస్ ఛైర్మన్ తుమ్మల చంద్రారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ రాగి వనమ్మ మాట్లాడుతూ అన్ని మున్సిపాలిటీ వార్డులలో సిమెంటు రోడ్డు నిర్మాణం జరుగుతుందని, హౌస్ ఫర్ ఆల్ పథకం కింద ఏ పేదవాడు అర్జీ పెట్టుకున్నా స్థలం, ఇల్లు ఇస్తున్నామని, ఇల్లు ఇవ్వాలంటే ఖచ్చితంగా రేషన్ కార్డు, ఆధార్‌కార్డులు వుండాలని అన్నారు. కార్డులు లేనివారు వెంటనే దరఖాస్తు చేసుకుని పొందాలని అన్నారు. టీడీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నదని అన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోనివారు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పిల్లలను ఉన్నత చదువుతు చదివించి వారి కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. పిల్లల చదువులకు ప్రభుత్వం మౌలిక వసతులు వున్నాయన్నారు. మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రభుత్వం నుండి మన మున్సిపాలిటీకి అనేక నిధులు సమకూరుస్తున్నారని, మనకు మేలు చేసిన వ్యక్తిని మనం మరువరాదని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో మూడు వార్డుల కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఓజిలి, మనం న్యూస్, జనవరి 04: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల టీడీపీ అధ్యక్షుడు విజయకుమార్ నాయుడు పిలుపునిచ్చారు. గురువారం ఓజిలి మండలం పున్నేపల్లి గ్రామంలో జరిగిన 5వ విడత 'మావూరు-జన్మభూమి' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఉపయోగించుకుని ఆరోగ్యవంతులుగా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సత్యవతి, టీడీపీ నాయకులు జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొనగా, సర్పంచ్ జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించాడు. అనంతరం గ్రామంలోని గర్భవతులకు తహసిల్దార్ సత్యవతి శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.

తూర్పు కంభంపాడు, గొల్లపల్లి, బోడిపాడులలో 'జన్మభూమి- మావూరు'

చేజర్ల, మనం న్యూస్, జనవరి 04: చేజర్ల రూరల్ మండలం తూర్పు కంభంపాడు, గొల్లపల్లి, బోడిపాడులలో గురువారం 'జన్మభూమి-మావూరు'కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం తూర్పు కంభంపాడులో ఎంపీడీఓ టి. మాణిక్యం, గొల్లపల్లి డిటి రామకృష్ణ, బోడిపాడులో ఎంఆర్ఓ ఎస్ఎం హమీద్‌లు పాల్గొన్నారు. తూర్పు కంభంపాడులో ముఖ్య అతిథిగా జడ్పీటీసీ పల్లాషరీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదూరుపల్లిలో నిర్మాణంలో వున్న గురుకుల పాఠశాల త్వరలో ప్రారంభించబడుతుందన్నారు. ఈ భవనం పేదకుటుంబాల బాలికల చదువు కోసం ప్రభుత్వం నిధులు వెచ్చించి నిర్మిస్తున్నారని తెలిపారు. కావున పేద కుటుంబాల వారు తమ పిల్లలను చదివించుకుని అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మా కుటుంబ కూడా పేద కుటుంబమేనని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నేత కొమ్మి రమేష్‌నాయుడు, సర్పంచ్, ఎంపీటీసీ, పంచాయతీ వార్డు మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్.జగన్‌తో దబ్బల శ్రీమంత్‌రెడ్డి

సూళ్లూరుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 04: సూళ్లూరుపేట మండలంలో గురువారం దబ్బల శ్రీమంత్‌రెడ్డి యూత్‌లో భాగంగా చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరిలో వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో కలిసి జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగన్‌తో కలసి వీరంతా పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్‌సిపి యూత్ నాయకుడు బిజ్జమాల నవీన్‌రెడ్డి, గోపి, మధు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు

జన్మభూమి- మావూరు



సూళ్లూరుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 04: సూళ్లూరుపేట మండల పరిధిలోని దామా నెల్లూరు, కోటపోలూరు, దామరాయి, ఇలుపూరు గ్రామ పంచా యతీల్లో గురువారం జన్మభూమి- మావూరు కార్యక్రమం నిర్వహించారు. దామా నెల్లూరు పంచాయతీలో ఎంపీడీఓ శివప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ప్రతి ఒక్కరూ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరిం చుకోవా లని ఆయన తెలిపారు. రేషన్ కార్డులు, వితంతు పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు ఈ కార్యక్రమంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన వారికందరికీ మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆత్మగౌరవ దీక్ష ప్రతిజ్ఞ చేశారు. మరుగుదొడ్లు అందరూ నిర్మించు కోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా వుంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పి మునిరాజా, వైద్య, ఆరోగ్య విద్యుత్, ఐసిడిఎస్, పోలీస్ శాఖ, అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమికి మిశ్రమ స్పందన



పెళ్లకూరు, మనం న్యూస్, జనవరి 04: పెళ్ల కూరు మండలం చావాలి గ్రామం లో గురువారం జరిగిన జన్మ భూమి- మావూరు సభ విజ యవంతమైంది. ఈ గ్రామం లో ప్రజలు 34 అర్జీలను ఇచ్చారు. ఆరు అర్జీలను పరిశీలించి రేషన్ కార్డులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరసా వెంకటరత్నం మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఈ సభ ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. గ్రామంలోని ప్రాథమిక, అంగన్‌వాడీ పాఠశాల్లోని పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు మాజీ మంత్రి పరసా వెంకటరత్నం, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం చేతులమీదుగా బహుమ తులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి స్పెషల్ ఆఫీసర్ నాగజ్యోతి అంగన్ వాడీ కేంద్రంలో అన్నప్రాసన నిర్వహించారు. పెళ్ల కూరు మండలంలోని పుల్లూరు గ్రామంలో తహ సిల్దార్ నాగరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం జరిగిన జన్మభూమి- మావూరు కార్యక్రమం వెలవెలబోయిందని చెప్పవచ్చు. ఈ గ్రామంలో కేవలం 11 అర్జీలు మాత్రమే వచ్చాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శన రెండవ రోజు

నెల్లూరు సిటీ, మనం న్యూస్, జనవరి 04: రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శన నగరంలోని సుబేదారుపేట సెయింట్ జాన్స్ ఆంగ్ల మాధ్యమ ఉన్నతపాఠశాలలో రెండవ రోజు గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. జిల్లాలోని కావలి డివిజన్‌లో ఉన్నత పాఠ శాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించారు. ప్రదర్శనలో విద్యా ర్థుల వద్ద ప్రదర్శనలను పరిశీలించి, వాటికి సంబంధించిన ఉపయో గాలు, ఇమిడియున్న సూత్రాలను గురించి తెలుసుకున్నారు. 12 మంది న్యాయ నిర్ణేతలు 6 ఉప అంశాల వారీగా ప్రదర్శనను పరిశీలించారు. యథావిధిగా ఉదయం నుండి భోజన విరామం వరకు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి. వివిధ జిల్లాల నుండి విచ్చే సిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు రుచిగా, శుచిగా భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. మధ్యాహ్నం 3 గంటలకు శాస్త్రవేత్తలైన జగదీష్, డిఆర్‌డిఓ డైరెక్టర్ ఎస్. వరప్రసాద్‌లు సందేశాలను వినిపించారు. సందేశాలను వినిపించారు. గొప్ప పరిశోధనలకు మూలం చిన్న ఆలో చనయే అని తెలిపారు. అన్ని వసతులు కలిగినవారు చేసే పరిశో ధనలకన్నా, తన సొంత మేధస్సుతో అందుబాటులో వున్న వస్తువులతో చేసే ప్రయోగాలే గొప్పవని తెలిపారు. అణుశక్తి మానవ కళ్యాణానికి వినియోగించుకోవచ్చునని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు విద్యార్థులకు 'శాస్త్ర సాంకేతిక రంగం- మానవునిపై ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. జిల్లా విద్యాశాఖాధికారి కె. శామ్యూల్ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శన సజావుగా జరిగింది.

శ్రీ చెంగాళమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు





సూళ్లూరుపేట రూరల్, మనం న్యూస్, జన వరి 04: పట్టణంలోని శ్రీ చెంగాళమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర‌రెడ్డి, ఈఓ శ్రీనివాసులురెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో హుండీ లెక్కించడం జరిగింది. నారాయణ స్కూల్ విద్యార్థులు కూడా ఈ లెక్కింపులో పాల్గొన్నారు. రెండు నెల 25 రోజుల తర్వాత గురువారం హుండీ లెక్కించామని తెలిపారు. హుండీలోని మొత్తం నగదు రూ.22,04, 470 లు వున్నట్లుగా వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆలయ దర్మకర్తల మండలి సభ్యులు వేనాటి గోపాల్‌రెడ్డి, పులుగు శ్రీనివాసులురెడ్డి, మీజూరు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి- మావూరు

మర్రిపాడు, మనం న్యూస్, జనవరి 04: మర్రిపాడు మండల పరిధిలోని కంపసముద్రం గ్రామంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి- మావూరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మర్రిపాడు మండల తహసీల్దార్ బి. వెంకట పద్మావతి పేర్కొన్నారు. గురువారం మర్రిపాడు మండల పరిధిలోని కంపసముద్రం, పల్లవోలు, ఏపిలిగుంట గ్రామాల్లో జరుగుతున్న జన్మభూమి- మావూరు కార్యక్రమానికి మర్రిపాడు మండల ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరో గ్యవంతులుగా వుండాలంటే ప్రజలు మరుగుదొడ్లు ఉపయోగించాలన్నారు. బహిరంగ మల విసర్జన చేయరాదన్నారు. కంపసముద్రం ప్రాథమిక పాఠశా లలో ఆయన మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీ లించారు. అనంతరం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో గర్భవతులకు శ్రీమంతం చేశారు. గ్రామంలోని రెవెన్యూ సమస్యలను అధికారులు పరిష్కరించడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయినా ఇంతవరకు బిల్లులు ఇవ్వలేదని గ్రామ స్తులు ఆరోపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బూదవాడ సొసైటీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చిన్నబ్బాయి, ఎపిఓ లక్ష్మీ నరసయ్య, సర్పంచ్ బి. హజరత్తయ్య, పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు, అంగన్‌వాడీ సూపర్ వైజర్ సుదర్శన్ మేడం తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి- మావూరు



సూళ్లూరుపేట టౌన్, మనం న్యూస్, జనవరి 04: సూళ్లూరుపేట మున్సి పాలిటీ పరిధిలోని 9, 10 వార్డులలో ఎలిమెంటరీ స్కూల్, బాబూజీ కాలనీ, 11, 12 వార్డులకు గాను ఎలిమెంటరీ స్కూల్ కచ్చేరివీధిలలో గురువారం జన్మభూమి- మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, కమిషనర్ టి.రాజగోపాల్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేనాటి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో య. 39.60 సెంట్లు స్థలంలో 1851 ఇళ్లు నిర్మిస్తున్నట్లుగా తెలిపారు. 971 పక్కా ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ అనంతరం ఇళ్లు నిర్మిస్తామన్నారు.

మొదటి విడతగా రూ.17,900లు నగదు, 20 బస్తాల సిమెంటు, రెండవ విడతగా రూ.67,500లు నగదు, 20 బస్తాల సిమెంటు, మూడవ విడతగా రూ.85,700 నగదు, 40 బస్తాల సిమెంటును ప్రభుత్వం వారు ఇస్తున్నట్లుగా తెలిపారు. జన్మభూమి- మావూరు కార్య క్రమాన్ని పేదలందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

నేడు ఎమ్మెల్యే కాకాణి రాక

పొదలకూరు, మనం న్యూస్, జనవరి 04: మండలంలోని దుగ్గుంట రాజుపాళెంలో శుక్రవారం సాయంత్రం పల్లె నిద్ర, రచ్చబండ కార్యక్రమానికి సర్వేపల్లి ఎమ్మెల్యే, జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొంటారని మండల వైసీపీ కన్వీనర్ పెద్దమల్లు రమణారెడ్డి తెలిపారు. మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించిన జెసి



సూళ్లూరుపేట టౌన్, మనం న్యూస్, జనవరి 04: సూళ్లూరుపేట మున్సి పాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠ శాల ఆవరణంలో ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లను గురువా రం జెసి ఇంతియాజ్ పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాకాటి, మాజీ మంత్రి పరసా, ఆర్‌డిఓ సేనా నాయక్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, మాజీ మండలాధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాల్, సూళ్లూరుపేట ఎంఆర్‌ఓ, అన్ని శాఖల అధికారులు విచ్చేశారు. మాజీ మంత్రి పరసా మాట్లాడుతూయ జనవరి 7, 8, 9 తేదీలలో జరుగనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌కు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అఖిలప్రియ, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు ఇన్‌చార్జ్ అమరనాథ్‌రెడ్డి, సినీ తారలు, కళాకారులు విచ్చేస్తారని తెలిపారు.

మాదిగలు పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదు

మర్రిపాడు, మనం న్యూస్, జనవరి 04: మర్రిపాడు మండల కార్యాల యం ఎదుట గురువారం మాదిగలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు చింతపల్లి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ మాదిగలకు ఎన్నికలకు ముందు పలు వాగ్దానాలు చేశారని, నేడు అధికా రంలోకి వచ్చిన తర్వాత అటు కేంద్రం, ఇటు రాష్ట్రం ప్రభుత్వాలు ఆది నుండి మోసం చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టలని కోరారు. అటు తెలంగాణా, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో ఎంఆర్‌పిఎస్ నాయకులు దీక్షలు చేపడుతున్నారని అన్నారు. 24 సంవత్సరాలుగా మందా కృష్ణమాదిగ పోరాటం చేస్తున్నారన్నారు. అయినా ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వ ర్గీకరణ బిల్లు కోసం పోరాడుతున్న మందా కృష్ణమాదిగను అక్రమంగా బంధించడం దారుణమన్నారు. మందా కృష్ణమాదిగను విడుదల చేయకపోతే మండలాల వారీగా రెండవసారి కురుక్షేత్ర యుద్ధంత జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య మాదిగ, జయరాజ్ మాదిగ, మహేష్‌కుమార్ మాదిగ, పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే సిఎం ధ్యేయం

- **మార్చిలోపు మరుగు దొడ్లు పూర్తి చేయాలి**



రాయచోటి, జనవరి 4, మనం న్యూస్: గురువారం జూనియర్ కాలేజిలో తెలుగు దేశం ప్రవేశపెట్టిన లక్ష్యాలను ప్రజలకు వివరించి అభివృద్ధి సాదించాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 9, 10 వార్డులకు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మార్చిలోపు పట్టణంలో ప్రతి ఒక్కరు మరుగు దొడ్లను నిర్మించుకోవాలని సూచించారు. పట్టణంలో ఎంత మంది మరుగు దొడ్లు నిర్మించుకొలేదని కార్యక్రమానికి వచ్చిన మహిళలను అడుగగా చాలా మంది నిర్మించుకోలేదని ఎమ్మెల్యేకి సమాధానం ఇచ్చారు. అనంతరం మరుగుదొడ్లు నిర్వహణ అధికారికి వివరణ అడిగేందుకు ప్రయత్నం చేయగా ఆ అధికారి కార్యక్రమం నుంచి వెళ్లిపోయినట్లు మున్సిపల్ అధికారి తెలిపారు. జన్మభూమి కార్యక్రమం ముగియాకుండానే అధికారులు ఏ విధంగా వెళ్లిపోతారని ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. మరుగుదొడ్ల విషయంపై ఉన్నతాధికారులతో చర్చించి వీలైనంత త్వరగా మరుగుదొడ్లు మంజూరుచేయిస్తానని ఆయన తెలిపారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన వివరించారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో అధికారులు తప్పని సరిగా ప్రభుత్వం నిర్ధేశించినా లక్ష్యాలను ప్రజలకు వివరించాలని అధికారులకు చూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చినామా పోయినామా అనిపించుకోకుండా భాద్యతగా వ్యవహరించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందివ్వాలని సూచించారు. అనంతరం రాయచోటి టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల ఫింఛన్లు, రాయచోటి పట్టణంలో 2వేల పింఛన్లు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. రాయచోటి మున్సిపాలిటి అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. 9వ వార్డులో ఆంజనేయ స్వామి గుడి వీధిలో రోడ్డు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న విషయం సభా దృష్టికి రావడంతో ఆయన స్పందించి వీలైనంత త్వరలో ఆ వార్డులో సిమెంటు రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. రాజ్యసభ సభ్యుడు సి యం రమేష్ పట్టణంలో మౌళిక వసతులకు రూ. 1.50 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా దృష్ట్యా పారిశుద్య కార్మికులు తక్కువగా వున్నారని వారి సంఖ్యను పెంచారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ నసీబూన్‌ఖానమ్, మున్సిపల్ కమీషనర్‌ను కోరారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో టీడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత, మున్సిపల్ కమీషనర్ ప్రసాద్‌రాజు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గాజుల ఖాదర్‌భాష, కో ఆప్షన్ మెంబర్ సలావుద్దీన్, పట్టణ వాణిజ్య కొప్పల గంగిరెడ్డి, కౌన్సిలర్లు పయాజ్, మాస్తాన్, ఆనంద్ రెడ్డి, ఖాదర్ వలి, ప్రభుత్వ ఆసుపత్రి అబివృద్ధి ఛైర్మన్ యస్ కె హుస్సేన్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి మహేశ్వర్‌రాజు, టీడీపీ జిల్లా కార్యదర్శి జానం రవీంద్రా, మున్సిపల్ అధికారులు, వివిద శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు అందించాలి



సంబేపల్లె, జనవరి 4, మనం న్యూస్: ప్రభుత్వ పథకాలన్నింటినీ రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ అందించాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అధికారులను సూచించారు. గురువారం మండలంలోని గున్నికుంట్ల, గురిగింజకుంట గ్రామాల్లో జరిగిన జన్మభూమిమా ఊరు ఐదో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. గున్నికుంట్లలో జరిగిన జన్మభూమిమా ఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్‌కార్డులు, పక్కా గృహాలు, పింఛన్లు, ఇతరత్రా పథకాల కోసం అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకుంటున్నారని, మంజూరులో జాప్యం జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసిన వారికి తక్షణమే బిల్లులు చెల్లించాలన్నారు. ప్రచార ఆర్భాటాలు మాని ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. గతంలో ఇచ్చిన అర్జీల పరిష్కారానికి కూడా అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రస్తుతం ప్రజల నుంచి వస్తున్న వినతులపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. అదే విధంగా గురిగింజకుంట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో రేషన్‌కార్డులు, భూసమస్యలు పరిష్కరించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారుసీ కార్యక్రమంలో సర్పంచ్ దండు నాగభూషణ్‌రెడ్డి, ఎంపీడీవో రమేష్‌బాబు, జన్మభూమి పరిశీలకుడు వినయ్‌చంద్, డీపీవో ఖాదర్‌బాష, మండల ప్రత్యేకాధికారిణి సావిత్రి, ఎంపీడీవో రమేష్‌బాబు, తహసిల్దార్ చంద్రమ్మ, ఏవో రమేష్‌బాబురావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలి



సుండుపల్లె, జనవరి 4, మనం న్యూస్: ఐదో విడత జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సుబ్రమణ్యంరెడ్డి, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు శివారెడ్డి తెలిపారు. రాయవరం ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖాధికారి వెంకటేశునాయక్ ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమిమా ఊరు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమిమా ఊరు కార్యక్రమం ప్రతి యొక్క సమస్య పరిష్కారం చేసేందుకేనని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి పేదలకు లబ్ధిచేకూర్చడమే ప్రభుత్వం యొక్క లక్ష్యమన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ఆయా శాఖల అధికారులతో వారు చేసిన అభివృద్ధి మరియు అందించవలసిన పథకాలను క్లుప్తంగా వివరించారు. ప్రజలు ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐదో విడత జన్మభూమి ముగుస్తుండటంతో ఇపుడే సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఇప్పట్లో ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించడం జరిగిందని, ప్రజలు, రైతులు, మహిళల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం విద్యార్థులకు గ్రామస్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో మురళీధర్, ప్రత్యేకాధికారి రంగయ్య, ఏపీవో సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమణ, పీఆర్ జేఈ రాజు, రామచంద్రయ్య, అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్యమే పరమావధి

సుండుపల్లె, జనవరి 4, మనం న్యూస్: ప్రతి ఒక్కరికీ పారిశుధ్యం పరమావధి అని ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంకెఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు గురుకుల పాఠశాల విద్యార్థులు సుండుపల్లెలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్క కుటుంబం మరుగు దొడ్లను నిర్మించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నినాదాలు చేశారు. అలాగే చెట్ల యొక్క ప్రాముఖ్యత గురించి వాటి పెంపకాన్ని పలువురు ఉపాధ్యాయులు తెలియజేశారు. అనంతరం ప్రతి ఒక్కరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని మరుగుదొడ్లను నిర్మించు కోవాలన్నారు. ప్రభుత్వం నుండి రూ.15 వేల ఆర్థికసాయం చేయడం, అందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా ఎవరైనా సమస్యలు ఉంటే ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో వినతిపత్రాలు అందించి సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, వ్యాయామ అధ్యాపకుడు నాగార్జున, ఎన్ఎస్ఎస్ పీవో సాలేహా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వైద్య విద్యార్థి ఆత్మహత్య



సంబేపల్లె, జనవరి 4, మనం న్యూస్: మండల పరిధిలోని దేవపట్ల గ్రామం ఆవులవాండ్లపల్లెకు చెందిన రెడ్డిమల్లు మనీష్ కుమార్‌రెడ్డి(22) అనే వైద్య విద్యార్థి మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. బంధువుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఆవులవాండ్లపల్లెకు చెందిన భాస్కర్‌రెడ్డి, నిర్మలల కుమారుడైన మనీష్ రెడ్డి భాస్క ర్‌రెడ్డి అన్న గంగిరెడ్డి చిన్న వయస్సులోనే దత్తత తీసుకున్నారన్నారు. మనీష్‌రెడ్డి పాండిచ్చేరిలోని ఎంజీఎం కళాశాలలో వైద్యవిద్య నాల్గో సంవత్సరం చదువుతున్నాడని, ఈ నేపథ్యంలో కళాశాలలో జరిగిన చిన్న సమస్యతో గత రెండు రోజులుగా తీవ్ర మనస్థాపానికి గురయ్యా డని తెలిపారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి మనీష్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడనే సమాచారం తెలియగానే కుటుంబసభ్యులు గురువారం ఉదయం హుటాహుటిన పాండిచ్చేరికి బయలుదేరి వెళ్లారు. రెండు కుటుంబాలకు కలిపి మనీష్‌రెడ్డి ఒక్కడే వారసుడు కావడంతో వారి కుటుంబాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

బాల్యంలోనే విద్య, మంచి నడవడిక నేర్పాలి



సుండుపల్లె, జనవరి 4, మనం న్యూస్: బాల్యంలోనే విద్య, మంచి నడవడిక నేర్పాలని తహసిల్దార్ సుబ్రమణ్యంరెడ్డి, మండల విద్యాశాఖా ధికారి వెంకటేశునాయక్‌లు తెలిపారు. మండలంలోని బుర్రలదిన్నెపల్లె సమీపంలో ఉన్న కాత్యాయని పాఠశాల నందు స్కూల్‌డే సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను మంచి నడవడిక కింది స్థాయి నుండే లభిస్తుందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పితే విద్యార్థులు మరింత మెరుగ్గా చదివే అవకాశాలు ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపి ఎటువంటి వ్యవసనాలను విద్యార్థులకు బానిస చేయకుండా జాగ్రత్తలు పడాలన్నారు. సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచితే బాగుంటుందన్నారు. అలాగే విద్యార్థులకు తక్కువ ఫీజుతో తెలుగు, ఇంగ్లీషు మీడియాలలో విద్యను అందించడం కాత్యాయని పాఠశాల యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సుమారు 30 మంది పేద విద్యార్థులకు ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. వేలకు వేల రూపాయలు డబ్బులు లాక్కుంటున్నా సమాజంలో విద్యను అందించి ఉచితంగా కూడా అందించి పాఠశాల యొక్క మరియు దాతృత్వాన్ని చాటుకోవాలన్నారు. అధునాతన నూతన విద్యావిధానంలో ఇంగ్లీషు విద్య మరియు కంప్యూటర్‌పై అవగాహన ప్రతి విద్యార్థికి అలవాటు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగరాణి, సుండుపల్లె వెల్ఫేర్ సొసైటీ సభ్యుడు సలీం, అబ్దుల్లా, కళాశాల వ్యవస్థాపకులు ప్రసాద్, ప్రిన్సిపల్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతిలా జన్మభూమి మా ఊరు



గాలివీడు, జనవరి 4, మనం న్యూస్: గత రెండు రోజులుగా జరిగిన జన్మభూమిమా ఊరు గ్రామసభలు ముందస్తు సంక్రాంతి పండుగలా ఉందని ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ నాగేశ్వరరావు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గురువారం తహసి ల్దార్ భవానీ ఆధ్వర్యంలో గరుగుపల్లెలో ఎంపీడీవో వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో గుండ్లచెరువులో జన్మభూమి మా ఊరు గ్రామసభలు జరి గాయి. గరుగుపల్లెలో జరిగిన గ్రామసభకు హాజరైన జేసీ మాట్లాడుతూ జన్మభూమిమా ఊరు గ్రామసభలను చూస్తుంటే గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పుడే సంక్రాంతి పండుగ జరుపుకున్నట్లుగా ఉందన్నారు. గ్రామసభలు జరుగుతున్న తీరు హాజరైన రైతులు ప్రజానీకాన్ని చూసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుతీరును క్షుణ్ణం గా గ్రామసభలో విషదీకరించారు. ప్రజలు తమ పేర్లను రికార్డులలో నమోదు చేయునపుడు, కచ్చితమైన పేర్లను నమోదు చేయులాగున చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన ప్రజలకు సూచించారు. అనంతరం జన్మభూమిమా ఊరు గ్రామసభలో శాఖల వారీగా ప్రగతి నివేదికలను అధికార బృందం తెలియజేశారు. ఈ మరుగుదొడ్ల నిర్మాణాలపై తహసిల్దార్ ఆధ్వర్యంలో గరుగుపల్లె ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేదవానికి పక్కా గృహ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి

నాయుడుపేట,మనంన్యూస్,జనవరి04:రాష్ట్రంలో వున్న ప్రతి పేద వానికి ఎన్టీఆర్ గృహ నిర్మాణం ద్వారా పక్కా గృహాలు నిర్మించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని నెల్లూరు జిల్లా శాసనమండలి సభ్యులు వాకాటి నారాయణరెడ్డి అన్నారు. గురువారం నాయుడుపేట పట్టణంలో జరిగిన 'జన్మభూమి-మావూరు' 5వ విడత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన సాధికారిక సర్వేలో ఇళ్ల లేని నిరుపేదలను గుర్తించి, అటువారికి ప్రభుత్వం శాశ్వత గృహాలను నిర్మిస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిరుపేదలకు శాశ్వత గృహాలు నిర్మిస్తున్నాయని తెలిపారు. అందుకుగాను ఒక్కొక్క గృహనికి రూ.3,50,000లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ పథకాలను ఇళ్ల లేని నిరుపేదలు సద్వినియోగం చేసుకుని శాశ్వత గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. జిల్లాకు రైతు రథం పథకం ద్వారా రెండు వేల ట్రాక్టర్లు మంజూరయ్యాయని, వాటిని రైతులకు దశలవారీగా పంపిణీ చేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు 24 గంటల కరెంటు నిరంతరాయంగా సరఫరా చేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలు మరింత అభివృద్ధి చెందాలని, ఉప ప్రణాళిక ద్వారా ప్రత్యేకమైన నిధులు కేటాయించి ఎస్సీ, ఎస్టీ కాలనీలను మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. డ్వాక్రా మహిళలకు రాయితీతో కూడిన వడ్డీలేని రుణాలను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదన్నారు. నాయుడుపేట, పూతలపట్టు జాతీయ రహదారిని త్వరలోనే 4 లైన్ల విస్తరణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. రానున్న ఎన్నికల లోపు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని ఆయన అన్నారు. అనంతరం గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు.

ముఖ్యమంత్రిని కలిసిన తెలుగుమహిళా జిల్లా అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి



ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతంపలుకుతున్న మల్లెల శ్రీవాణి

రాజంపేట,జనవరి4(మనంన్యూస్):రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును తెలుగుమహిళా జిల్లా అధ్యక్షురాలు, రాజంపేట మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లెల శ్రీవాణి కలిసినట్లు ఆమెతెలిపారు. పులివెందుల జన్మభూమిమాఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు పార్లం పల్లికి చేరుకున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు రాజంపేటకు చెందిన మల్లెల శ్రీవాణి పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె రాజంపేటపరిధిలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళినట్లు మల్లెల శ్రీవాణి పేర్కొన్నారు.

రక్తనిధి సిబ్బంది వేతనాలను త్వరలోనే చెల్లిస్తాం ముఖ్యమంత్రి

పులివెందుల జనవరి 04 మనం న్యూస్ :రాష్ట్రంలోని రక్తనిధి కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలను త్వరలోనే చెల్లిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామి ఇచ్చారని బ్లడ్ బ్యాంక్ సూపరింటెండెట్ డాక్టర్ వెంకటనారాయణ తెలిపారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ముఖ్యమంత్రి బుధవారం పులివెందుల వచ్చిన సందర్భంగా రక్తనిధి, రక్తనిల్వల కేంద్రాల సిబ్బంది ముఖ్యమంత్రిని కలిసి తమకు 9 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని వెంటనే బకాయిలు చెల్లించాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశామన్నారు. మా మొరను ఆలకించి వెంటనే వేతనాలను చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారన్నారు. ఇందుకు సహకరించిన మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ ఎస్‌వీ సతీష్‌కుమార్‌రెడ్డి, రాయలసీమ టీడీపీ శిక్షణా శిబిరాల డైరెక్టర్ రామ్ గోపాల్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ నంద్యాల హేమాద్రి రెడ్డిలకు రక్తనిధి సిబ్బంది కృతజ్ఞతలు తెల్పారు.

పార్టీలకతీతంగా అధికారులకు ప్రజలకు సేవలందించాలి

- ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు ముందుండాలి
- అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లాకలెక్టర్ బాబురావునాయుడు



బద్వేలు,జనవరి04(మనంన్యూస్): మండలంలోని మల్లెపల్లె గ్రామంలోని గ్రామ పంచాయతీలో గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ బాబురావునాయుడు హాజరై అనంతరం ఆయన సమావేశంలో మాట్లాడుతూ జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి వచ్చిన గ్రామ ప్రజలను అధికారులు ఆహ్వానించి వారి సమస్యలను తీర్చేవిధంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు ముందుగా గ్రామ ప్రజలకు తెలియజేయాలని, ఎస్సీ,ఎస్టీ , బీసీ , ఓసీ, మైనార్టీలకు సంబంధించి స్కీముల గురించి జన్మభూమి కార్యక్రమానికి ముందుగానే గ్రామాలలో ఉన్న టువంటి ప్రజలకు తెలియజేయాలని ఆయన సమావేశంలో తెలిపారు.ఈ నెల2వతేదిన జన్మభూమి కంటే ముందు అధికారులు తెలియజేయాల్సిన బాధ్యత ఎంతైనా అధికారులపై ఉందన్నారు. ఈ సమావేశానికి హాజరైన రైతులను జన్మభూమి అంటే ఏమిటని ప్రశ్నించారు. నాగరికతకు గుర్తింపుగా పనిచేయాలని , పార్టీలకతీతంగా అధికారులు పనిచేయాలని గ్రామాలలో అపరిశుభ్రత లేకున్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు.కొంత మంది మద్యానికి బానిసలై మహిళలను వేధిస్తూ జల్సాలలకు అవాటు పడుతున్నారని మహిళలు పడుతున్న అగచాట్లను గమనించాలని ఆయన అన్నారు. అలాగే ఇటీవల కడపజిల్లాలో ఓ వ్యక్తి మద్యానికి బానిసై భార్యను, బిడ్డలను హతమార్చాడని కావున ఎవరూ కూడా మద్యానికి బానిస కాకూడదని పేదలు జీవనం కోసం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఇటీవల జిల్లాలో కలసపాడు మండలంలో అధికారుల పనితీరు చాలా చక్కగా ఉందని వారికి గుర్తింపుగా ప్రభుత్వం ఎ గ్రేడు ఇచ్చిందని కావున మండలస్థాయి అధికారులు ఈ విషయంపై గుర్తించి అధికారులు తమవంతు కృషిచేసి మంచి ఫలితాలకు కృషిచేసే వారు పనిచేస్తున్న మండలాలలో కూడా గ్రామస్తులకు మెరుగైన సేవలందించి ఎ గ్రేడు వచ్చేలా కృషిచేయాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు జన్మభూమి కమిటీల ద్వారా ఎవరైనా తప్పులు చేసినట్లయితే అలాంటివారిపై కూడా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో ఇంకా ఎవరైనా మరుగుదొడ్లు నిర్మించుకోకుంటే వారికి ఈ నెలాఖరువరకు గడువు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి క్రిష్టయ్య, తహశీల్దారు దామోదర్‌రెడ్డి, ఈవోపీఆర్‌డి రామచంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్ పెంచలయ్య, సహకారబ్యాంక్ ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి, సుబ్రమణ్యం, ఆర్‌డబ్ల్యుఎస్ బాలక్రిష్ణ, వైద్యాధికారులు, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, పోలీసుశాఖ వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

నగరపాలక పాఠశాలలను ఇ - స్కూల్‌గా మారుస్తాం

- మునిసిపల్ కమీషనర్



తిరుపతి కార్పొరేషన్, జనవరి 04, మనం న్యూస్: తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని కుమ్మరితోపు, హమీద్‌నగర్‌లో మాలవ్యాజి ఉన్నత పాఠశాలలను కమీషనర్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా కమీషనర్ ప్రతి తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. కమీషనర్ 10వ తరగతి విద్యార్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలందరూ శ్రద్ధగా కష్టపడి చదివితే మంచి ఉత్తీర్ణత శాతం సాధించవచ్చని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులని కమీషనర్ కొన్ని ప్రశ్నలను అడిగి వారి నుంచి సమాధానాలు రాబట్టడం జరిగింది. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించే విధానము అర్థం అవుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి బయపడకుండా పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం కావాలని మరియు 10వ తరగతి అనేదే విద్యార్థులకు తొలి దశ అని, ఈ దశలో ఎటువంటి పొరపాటు చేయకుండా చదివితే మన జీవితం సుఖమయంగా ఉంటుందని మరియు ఉపాధ్యాయులు బోధించేటప్పుడు మనకు డౌట్స్ వస్తే వెంటనే అడిగి తెలుసుకోవాలని కమీషనర్ తెలియచేశారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎటువంటి లోపం లేకుండా శ్రద్ధగా పాఠ్యాంశాలను బోధించాలని తెలిపారు. పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్‌తో పాటు మాలవ్యాజి ప్రధాన ఉపాధ్యాయులు మునీర్ అహమద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం

రాయచోటి, జనవరి 4, మనం న్యూస్: చిన్నమండెం మండలంలోని కేశాపురం, బోనమల గ్రామాల్లో జన్మ భూమి మా ఊరు కార్యక్రమాలు నిర్వహించారు. కేశాపురం గ్రామాల్లో సర్పంచ్ పుల్లమ్మ ఆధ్వర్యంలోను, బోనమల గ్రామంలో సర్పంచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాల్లో నిర్వహించారు. ఈ గ్రామసభలో చిన్నమండెం మండలాధ్యక్షుడు బెల్లం నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు మారుమూల ప్రాంతాల్లో కూడా అందాలనే ఉద్దేశ్యంతో ఈ జన్మభూమిమా ఊరు కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. పింఛన్లు, డీఫారాలు, రేషన్‌కార్డులు, కొత్తవి వచ్చినటువంటివి ఇవ్వడం జరుగుతుందని, అలాగే సంక్రాంతి చంద్రన్న కానుకలు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ పథకాల ద్వారా అందరూ లబ్ది పొందాలన్నారు.